16 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 80 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## స్వాతంత్రం కోసం పోరాడిన పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 15:**
స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు

# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం



- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్15( వెలుతురు):**
రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని



## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

**చెన్నై,ఆగస్ట్15( వెలుతురు):**





## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):**
ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు– ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి






## 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో కేసీఆర్ లా పాలించిన నాయకుడు ఒక్కరు కూడా లేరు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ పేరు ఎత్తడమే పాపమైన రోజుల్లో పార్టీ పెట్టడం దుస్సాహసమే
- పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పును కేవలం 20 నెలల్లోనే రేవంత్ రెడ్డి చేసిండు
- మహేంద్ర తోటకూరి రాసిన ప్రజా యోధుడు పుస్తక ఆవిష్కరణ సభలో కేటీఆర్

## హామీల అమలుతో పాటు సంక్షేమం



- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ
- సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

**సిద్ది పేట,ఆగస్ట్15( వెలుతురు):**
ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్ది పేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్



# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- నీటి వాటాల విషయంలో రాజీలేదు
- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):**
సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ



పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం




## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):**
దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ– అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం


- ఎపికి పెట్టుబడుల వెల్లువ
- గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం
- గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది
- పదిలక్షల కోట్ల అప్పలతో ఎపిని దివాళా తీయించింది
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
- 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం
- 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ది
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్ట్15( వెలుతురు):**
గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వినకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు




## ఉక్రెయిన్ యద్దం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

- పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్,ఆగస్ట్15( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ–కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్

## స్వాతంత్ర్యం కోసం పోరాడిన పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చేసిన పలు కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథిగా హాజర్యయారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీజేపీ ఆఫీస్ లో ఎంపీ గారి తో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ చౌక్ గాంధీ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరిస్నుకోవలన్నారు. త్యాగధనుల ఆశయ సాధన దిశగా ప్రధాని నరేంద్ర మోడీ గారు సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద లాలా మున్నా, జోగు రవి. ఆకుల ప్రవీణ్. కృష్ణ యాదవ్. బోయార్ విజయ్ వేద వ్యాస్. రత్నాకర్ రెడ్డి రాము. రాజేష్ శ్రీనివాస్ రాకేష్ సునంద ధోని జ్యోతి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి

నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ కన్నుమూశారు. శుక్రవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన 80వ ఏట మృతి చెందారు. ఇటీవలే ఆగస్టు 8న చెన్నైలోని తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. గణేషన్ తమిళనాడు బీజేపీకి చెందిన సీనియర్ నేత. ఆర్ఎస్ఎస్ నేపథ్యం కూడా ఉంది ఆయనకు. 2023 ఫిబ్రవరి 19 నుంచి నాగాలాండ్ గవర్నర్ గా పనిచేస్తున్నారు. నాగాలాండ్ కు పనిచేసిన వారిలో ఆయన 19వ గవర్నర్. అంతకు ముందు ఆయన మణిపూర్ కు 17వ గవర్నర్ గా కూడా పనిచేశారు. 2021 ఆగస్టు 27 నుంచి 2023 ఆగస్టు 19 మధ్య కాలంలో మణిపూర్ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా 2022 జులై 18 నుంచి 2022 నవంబర్ 17 మధ్య కాలంలో వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవులు చేపట్టక ముందు ఆయన రాజ్య సభ సభ్యునిగా పనిచేశారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. గణేషన్ 1945 ఫిబ్రవరి 16న బ్రాహ్మణ కుటుంబంలో ఇలకుమిరకవన్, అలమేలు దంపతులకు జన్మించారు. చిన్నతనంలో తండ్రి మరణించడంతో అతని అన్న దగ్గర ఉండి చదువుకున్నారు. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ లో జాయిన్ అయ్యి ప్రచారక్ గా పనిచేశారు. తమిళనాడులో బీజేపీ పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేసిన గణేషన్ మృతి తీరని లోటని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):

తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

## హామీల అమలుతో పాటు సంక్షేమం

లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకే పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికీ 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరఫున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజ్ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఏఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక ఘనపైన ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంపుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నవీ కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదరికం నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండల కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించామన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు- చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ యద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.



# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు.

సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

### పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డాం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**





**ములుగు జిల్లా వెలుతురు ఆగస్టు 15:**
ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 79 వ స్వాతంత్ర దినోత్సవం

### జాతీయ జెండా ను ఎగిరేసిన ఐఏఎస్ భారతి లక్‌పతి నాయక్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**
79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా... ఆడవారికి ఆదర్శనంగా నిలిచిన ఐఏఎస్ భారతి లక్‌పతి నాయక్ శుభాకాంక్షలు తెలియచేస్తూ మన ఇండియా జండాను ఎగిరేశారు... భారతి లక్‌పతి నాయక్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక ఐఏఎస్ అధికారి. ఆమె ప్రస్తుతం సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2006 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన భారతి లక్‌పతి నాయక్, ఇంతకు ముందు అనేక కీలక స్థానాల్లో పనిచేశారు.

వివరాలు:

గుర్తింపు:
భారతి లక్‌పతి నాయక్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన ఐఏఎస్ అధికారులలో ఒకరు.

ప్రస్తుత పదవి:
ఆమె ప్రస్తుతం తెలంగాణ సమాచార కమిషన్ కార్యదర్శిగా ఉన్నారు.

బ్యాచ్:
2006 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందినవారు.

పదవీ బాధ్యతలు:
ఇంతకు ముందు ఆమె వివిధ శాఖలలో కీలక బాధ్యతలు నిర్వహించారు.

## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం



దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):**
రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టి కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు- సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు- ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

# తల్లి ప్రణాళిక కుమారుడి హత్య !

**తూప్రాన్ పోలీసుల చాకచక్య దర్యాప్తులో నేరస్తుల అరెస్ట్, రిమాండ్**

**తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్.**



**వెలుతురు తూప్రాన్ ఆగస్టు 15:**
మండలంలో నెలల తరబడి మిస్టరీగా ఉన్న ఒక గుర్తు తెలియని మగశవం కేసును తూప్రాన్ పోలీసులు విజయం సాధించారు. తల్లి మరియు ఆమె వివాహేతర సంబంధం ఉన్న వ్యక్తి కుమారుడిని ప్రణాళికబద్ధంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి రావడం స్థానికంగా సంచలనంగా మారింది. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ 2024 నవంబర్ 28న తూప్రాన్ మండలం అబోతుపల్లి గ్రామ శివారులోని హల్ది వాగులో గుర్తు తెలియని మగశవం కనిపించడంతో, తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నెంబర్ 432/2024, U/s 103(1), 238 BNS కింద నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు తూప్రాన్ పట్టణంలో పోస్టర్లు అతికించారు. ఈ ఏడాది ఆగస్టు 15న, పోస్టర్లు చూసిన ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారంతో మృతుడు అహ్మద్ పాషా ఏ పాషా (25), తండ్రి జహాంగీర్, గ్రామం వెంకటాయిపల్లి, తూప్రాన్ మండలానికి చెందినవాడని గుర్తించారు. విచారణలో, మృతుడి తల్లి మహమ్మద్ రహేన (48) గత 15 సంవత్సరాలుగా కందల బిక్షపతి (55), ముప్పిరెడ్డిపల్లి గ్రామం, మనోహరాబాద్ మండలం వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. మృతుడు ఆ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, ఇద్దరూ అతన్ని తొలగించాలని ప్రణాళిక చేశారు. నవంబర్ 28న బిక్షపతి ద్విచక్ర వాహనం (నెంబర్ AP23AM7574)పై అహ్మద్ పాషాను హల్ది వాగు వద్దకు తీసుకెళ్లి, మద్యం తాగించారు. మద్యం మత్తులో ఉన్న సమయంలో, త్రాడు మరియు చున్నీతో గొంతు నులిమి హత్య చేసి, శవాన్ని వాగులో పడేశారు. తల్లి రహేన ఎటువంటి మిస్సింగ్ ఫిర్యాదు చేయకపోవడంతో, ప్రారంభంలో కేసు దర్యాప్తు కష్టతరమైంది. అయినప్పటికీ, తూప్రాన్ వలయాధికారి శ్రీ రంగ క్రిష్ణ, ఎస్సై శివానందం, ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్ , కృష , వెంకట్ , సురేష్, జె .నరేందర్ గౌడ్ నిశిత దర్యాప్తుతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. DSP నరేందర్ గౌడ్ ఈ కేసు చేధనలో చూపిన పట్టుదల, ఆధార సేకరణ, నిందితుల అరెస్టుకు బాధ్యత వహించిన సిబ్బందిని అభినందించారు. ద్విచక్ర వాహనం నెంబర్ AP23AM7574. ఈ కేసు, ఎటువంటి ఫిర్యాదు లేకపోయినా, ఆధారాలు సేకరించి నిందితులను అరెస్టు చేయడం ద్వారా తూప్రాన్ పోలీసులు చూపిన చాకచక్యానికి నిదర్శనంగా నిలిచింది. కేసు చేదించిన తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ, తూప్రాన్ ఎస్ఐ శివానందము, కానిస్టేబుల్లు గోవర్ధన్, కృష్ణ, వెంకట్ ను ఎస్పీ అభినందించడం జరిగిందని, త్వరలోనే ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందజేయడం జరుగుతుందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మీడియాతో తెలిపారు.

# మీరు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... మేం హిందూ కుల వృత్తులను కాపాడుకునే ఉద్యమం చేస్తాం

- రోహింగ్యాలు గో బ్యాక్ ఆందోళనలు చేస్తాం...
- మర్వాడీ గో బ్యాక్.... హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర
- కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలివి
- పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
- రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాలు చేస్తాం
- ఓట్ల చోరీకి, బీజేపీకి ఏం సంబంధం?
- మేం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా?
- ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా?
- కేంద్రంలో బీజేపీకి 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి?
- రాహుల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....
- హిందూ కులవృత్తులను దెబ్బతీసేలా మటన్, డ్రైక్లీన్ షాపులు ఒక వర్గం వారే నిర్వహిస్తుంటే నోరెందుకు మెదపరు?
- హైదరాబాద్ యూసుఫ్ గూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్





**హైదరాబాద్ వెలుతురు ఆగస్ట్ 15:**
మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. “మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారు. జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ నుండి ఎందుకు వెళ్లిపోవాలి?”అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయని అన్నారు. హిందూ కుల వృత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వృత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. శుక్రవారం రోజున సాయంత్రం హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో బీజేపీ సెంట్రల్ జిల్లా శాఖ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘హర్ ఘర్ తిరంగా ర్యాలీ” కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే. మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం. 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో ‘హర్ ఘర్ తిరంగా’ పేరుతో ర్యాలీలను ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో కాంగ్రెస్ మూర?త్వ పాలనలో జాతీయ జెండా పండుగను కూడా నిర్వహించుకోలేకపోయాం. జాతీయ జెండా పండుగను కొందరికే పరిమితం చేశారు. నరేంద్రమోదీ వచ్చాక ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరేసేలా చర్యలు తీసుకున్నారు. వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాలు, కోట్లాది మంది పోరాటాలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. నరేంద్రమోదీ పాలనలో అనేక మార్పులు వచ్చాయి. ఇకపై చరిత్ర చెప్పుకోవాలంటే నరేంద్రమోదీకి ముందు, ఆ తరువాత పాలన అంటూ చెప్పుకునే పరిస్థితి వచ్చింది. 370 ఆర్టికల్ రద్దుతో శ్యామాప్రసాద్ కలలను సాకారం చేశారు. కాశ్మీర్ పై జాతీయ జెండాను ఎగరేయగలుగుతున్నామంటే కొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్లు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు. కొంత మంది మాదిరిగా తెలంగాణను దోచుకోలేదు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించాలి. ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుంది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉండకూడదని అంటున్నారా? సిగ్గుండాలే. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాతబస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు? మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం. ఓట్లను తొలగించేది, చేర్పించేది ఎన్నికల సంఘం పని. ఓట్లకు బీజేపీకి సంబంధం ఏముంది? ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ద సంస్థ.



నిజంగా ఓట్ల చోరీ మా చేతుల్లో ఉంటే మాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అన్నీ సీట్లలో గెలిచేవాళ్లం కదా? తెలంగాణ, కర్నాటకలో బీజేపీయే అధికారంలోకి వచ్చేది కదా? నేనడుగుతున్నా తెలంగాణలో ఓట్ల చోరీ చేసే కాంగ్రెస్ గెలిచిందా? ఓట్ల చోరీ చేసే కర్నాటకలో గెలిచిందా? ఓట్ల చోరీ చేసే ఇండీ కూటమి 230 ఎంపీ సీట్లను గెలుచుకుందా? మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే ఓట్ల చోరీ జరిగినట్లా? వాళు చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా? ఇదేం పద్దతి? అంతెందుకు... పాతబస్తీలో అడ్డగోలుగా దొంగ ఓట్లున్నాయని అనేక ఆందోళనలు చేస్తున్నారు. ఒక్క ఇంటిలో 300 ఓట్లున్నాయి? వాటిని తీసేయాలా? వద్దా? కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. వాటిని మీరు ఎందుకు తొలగించాలని ఎందుకు ఈసీకి చెప్పడం లేదు? 160 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంది. 11 ఏళ్లపాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేకపోతోంది. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోంది. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారింది. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నా.

## దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు

**- అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు**

**న్యూఢిల్లీఆగస్ట్15( వెలుతురు):**
దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. ’నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. భారత్‌కు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటు-న్నట్టు- ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

# సంపాదకీయం.. ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర





పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు.

అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

## ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

**- వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే**



**న్యూఢిల్లీ,ఆగస్ట్15( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

**- 25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు**

**వరంగల్,ఆగస్ట్15( వెలుతురు):**



రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

## 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో కేసీఆర్ లా పాలించిన నాయకుడు ఒక్కరు కూడా లేరు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**
తెలంగాణ కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించే సన్నాసులకు 25 ఏండ్ల క్రితం ఈ గడ్డపై ఉన్న నిర్భంద పరిస్థితులు ఏ మాత్రం తెలియవన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. తెలంగాణకు బద్ద వ్యతిరేకి అయిన చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుకుంటే రాజకీయ పార్టీ పెట్టాలని ఆలోచించడమే దుస్సాహసం అన్నారు. శూన్యం నుంచి సునామీని సృష్టించినట్టుగా తెలంగాణ రానే రాదన్న అనుమానాలను పటాపంచలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్ అన్నారు. తల్లికి జన్మనిచ్చిన తనయుడు అని కేసీఆర్ ను ప్రజాకవి గోరటి వెంకన్న ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించిన కేటీఆర్, భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ పుస్తకావిష్కరణ జరగడం సముచితమని, తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా కేసీఆర్ కి ఇది గొప్ప కానుక అన్నారు. కేసీఆర్ అప్పులు చేశారని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ రెడ్డి వరకు చేస్తున్న తప్పుడు ప్రచారానికి చెంప దెబ్బ లాంటి సమాధానాన్ని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు కేటీఆర్. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం ?2 లక్షల 80 వేల కోట్లు మాత్రమే అని సాక్షాత్తు మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతకాక, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, అప్పుల పేరుతో కేసీఆర్‌ను కాంగ్రెస్ బద్నాం చేస్తుందన్నారు కేటీఆర్. కేంద్రం చెప్పిన ఆ లెక్కలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి, తెలంగాణ ఖ్యాతిని హిమాలయాల ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అన్న కేటీఆర్, వ్యవసాయంలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చారని తెలిపారు. భారతదేశంలో మొదటిసారి ఇంటింటికి నల్లానీళ్లు ఇచ్చి ఆడబిడ్డల కష్టాన్ని తీర్చడం తో పాటు నల్గొండలో ఫ్లోరోసిస్ మహమ్మారిని శాశ్వతంగా తుడిచిపెట్టిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన ఏ ఒక్క ముఖ్యమంత్రికి రాలేదన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకం పెట్టి ?73 వేల కోట్లను 70 లక్షల మంది రైతులకు అందించిన ఒకే ఒక్క నాయకుడు స్వతంత్ర్య భారత చరిత్రలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎదుర్కొని అత్యద్భుతంగా పనిచేసిన నాయకుడిని బద్నాం చేస్తున్న కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలను తిప్పికొట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మరిన్ని కేటీఆర్ పాయింట్స్

2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌గారితో గడిపే అవకాశం దక్కింది ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆరోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్‌గారు పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. 1971లో తెలంగాణ ప్రజా సమితి బ్యానర్ మీద 11 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచి కాంగ్రెస్‌లో విలీనం కావడం వల్ల, 370 మంది ఆత్మబలిదానాలు వృథా కావడంతో ఇక తెలంగాణ రాదన్న నిరాశ ప్రజల్లో ఉండేది. ఎన్టీఆర్, ఎంజీఆర్ లాగా కేసీఆర్ సినిమా స్టార్ కాదు. ఆయనకు కుల బలం, ధన బలం, మీడియా పవర్, బలగం ఏమీ లేవు. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. పార్టీ పెట్టినప్పుడు కేసీఆర్ వయస్సు 47 ఏళ్లు. రాజకీయ నాయకులకు అది టేకాఫ్ టైం. ఆ సమయంలో ఒక లక్ష్యంతో ప్రజల కోసం ముందుకు రావడం సాధారణ సాహసం కాదు. దృఢ సంకల్పం, దైవ బలం ఉన్న యోధుడికే అది సాధ్యమవుతుంది, సామాన్యులకు కాదు. శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌గారిని ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. "నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి" అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు. ఆరు గ్యారెంటీలతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా పట్టణాలను ఎలా విస్తరించాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్. అందుకే పదేళ్లలో మనం సాధించిన విజయాలు మామూలు కాదు. "ఉద్యమకారులు మంచి పరిపాలన చేయలేరని అనుకునేవాళ్లం, కానీ మీకు మాత్రం మంచి నాయకుడు దొరికాడని" గతంలో అరుణ్ జైట్లీ మాతో అన్నారు. సాధించిన రాష్ట్రానికే ముఖ్యమంత్రి కావడం అందరికీ దక్కే అదృష్టం కాదు, నువ్వు కారణజన్ముడవని ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కేసీఆర్‌ను మెచ్చుకొని ఆశీర్వదించారు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టినట్టు, పరిపాలన చేతగాక కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారు. కరోనా సమయంలో రూపాయి ఆదాయం లేకపోయినా, ఒక్క సంక్షేమ పథకం కూడా ఆగలేదు. రైతుబంధు, కల్యాణలక్ష్మి, పెన్షన్లు, ధాన్యం కొనుగోలు ఆగలేదు. హైదరాబాద్‌లో రోడ్లు కూడా వేశాం. సమర్థవంతమైన నాయకుడు ఉన్నాడు కాబట్టే ఆదాయం లేకపోయినా సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల మాదిరిగా పరుగులు పెట్టించాం. 'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్టు, ఈ రోజు ఆదాయం ఉంది, అద్భుతమైన రాష్ట్రం ఉంది, కేసీఆర్ వేసిన అద్భుతమైన ప్లాట్‌ఫామ్ ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు. డబ్బులు కూడబెట్టుకొని ఢిల్లీకి మూటలు పంపాలన్న ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు. తలసరి ఆదాయంలో దేశంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణను నంబర్ వన్ స్థానానికి తీసుకొచ్చింది కేసీఆర్ నాయకత్వం కాదా? "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అన్న అపనమ్మకాన్ని పోగొట్టి, ఆడబిడ్డలు సర్కారు దవాఖానాల్లో కేసీఆర్ కిట్లు తీసుకొని పండంటి బిడ్డలకు జన్మనిచ్చిన సంగతి వాస్తవం కాదా? మాతా శిశు మరణాలను తగ్గించి ఆరోగ్య రంగంలో 14వ స్థానం నుంచి మూడో స్థానానికి తెలంగాణ వచ్చిన మాట వాస్తవం కాదా? ఐటీ రంగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యం... ఇలా ఏ రంగం తీసుకున్నా కేసీఆర్ నాయకత్వం అద్భుతాలు సృష్టించింది. అలాంటి కేసీఆర్ గురించి మహేంద్రగారు సమగ్రంగా, అద్భుతంగా రాశారు. ఇందులో కేసీఆర్ బాల్యం, చదువు, రాజకీయాలు, ఉద్యమం, పదేళ్ల పాలన విజయాలు ఉన్నాయి. పదేళ్లు మనం శక్తియుక్తులన్నింటినీ తెలంగాణ నిర్మాణం మీద పెట్టాం. మనం చేసిన పోరాటాన్ని, తెలంగాణ గొప్పతనాన్ని చెప్పుకోలేకపోయాం. కాళోజీ, జయశంకర్, కేసీఆర్‌తో పాటు మరెందరో తెలంగాణ పోరాట యోధుల జీవిత చరిత్రలను నేటి యువతకు తెలిసేలా పుస్తకాలు, ఆడియో, వీడియో రూపాలను తీసుకురావాలి.

### కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో

## 60కి చేరిన మృతులు

**- మరో వందమందికి తీవ్ర గాయాలు**

**- కొనసాగుతున్న సహాయక చర్యలు**

**శ్రీనగర్,ఆగస్ట్15( వెలుతురు):**
జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల



ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 15:**
సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు... సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవికాంత్ రెడ్డి సూచించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, వనజ, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, ట్రెజరర్ రాజేష్, ఈసీ సభ్యులు రమాదేవి, వసంత్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచాల సహకార సంఘం పై జాతీయ పతాకం ఎగురవేసిన చైర్మన్ వెదిరె హన్మంతు రెడ్డి



**మంచాల వెలుతురు ఆగస్టు15:**
మంచాల మండలం 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంచాల వ్యవసాయ సహకార సంఘం పాల మండలి ఆధ్వర్యంలో సహకార సంఘం కార్యాలయంపై జాతీయ పథకం జెండా ఎగురవేసిన సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంతు రెడ్డి ఈకార్యక్రమంలో మంచాల యంపిడిఓ అన్నారం బాలశంకర్ వ్యవ సాయశాఖ అధికారి శ్రీలత డైరెక్టర్లు సత్యనారాయణ జెనిగే వెంకటేష్ యాదవ్ కొంగర జనార్దన్ రెడ్డి మం చాలమాజీ ఎంపీటీసీ, ఎద్మ నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి మాజీ సర్పంచ్ సుంకరి పాండరి నాథ్ గౌడ్ మాజీ వార్డు మెంబర్ లింగంగౌడ్, సహకార సంఘం సిబ్బంది అచ్చన రమేష్ సంతోష్ బుగ్గ రాములు లింగం తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో జాతీయ పతాకం ఎగుర వేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు15:**
ఇబ్రహీంపట్నం 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజాభవన్ ఎదుట ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ పథకం ఎగురవేసి 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసి శేఖర్ గౌడ్ మామ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు శేఖర్ రెడ్డి మహిళా నాయకురాలు అమృత సాగర్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాంత్ చారి మరణంతోనే మలిదశ తెలంగాణ ఉద్యమం అగ్నిలా వ్యాప్తించింది

**- ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్ట్ 15:**
తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 39వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి,త్యాగం చిరస్మరణీయమన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ తెలంగాణ వస్తదో రాదోనని ఉస్మానియా యూనివర్సిటీలో శ్రీకాంతాచారి రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారని 2009 లో ఓయు క్యాంపస్ లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకు న్నాడు. మంటలు శరీరాన్ని కాల్చేస్తున్నా జై తెలంగాణ అంటూ నినదించాడు. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలిస్తుండగా చివరి మాటల్లోనూ తెలంగాణ సాధించుకోవాలంటూ సహచరు ఉద్యమకారులకు మిత్రులకు చెప్పి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీకాంతాచారి మరణించారని ఆయన మరణంతో తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా దహాగ్నిలా వ్యాపించిందని లింగంగౌడ్ అన్నారు. ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టాంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు



## ఘనంగా ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ (హైదరాబాద్) అసోసియేషన్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**



ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ (హైదరాబాద్ ) ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో స్థిరపడిన అసోసియేషన్ ఫర్ ఏపి పెన్షనర్ల ప్రోగ్రాంకు బి. లక్ష్మీకాంతం ఐఎఎస్ ఆర్టీడీ మాజీ జిల్లా కలెక్టర్ కృష్ణ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతదేశంలోనే కాకుండా ఉత్తర కొరియా దక్షిణ కొరియా బహ్రెయిన్ కాంగో, లీచ్టెన్‌స్టెయిన్‌లో కూడా జరుపుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన తర్వాత భారతదేశం జిడిపి, అక్షరాస్యత, జీవితకాలం, అంతరిక్ష అన్వేషణలు, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, విదేశీ వాణిజ్యం, విమానాశ్రయాలు, రోడ్ నెట్‌వర్క్, రైల్వే నెట్‌వర్క్, ఇంధన ఉత్పత్తి, విద్య, ఆరోగ్య రంగాలలో అద్భుతమైన పురోగతిని దేశం కనబరుస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, 4.19 ట్రిలియన్ డాలర్లు,



అక్షరాస్యత రేటు దాదాపు 77%, జీవితకాలం దాదాపు 71.5 సంవత్సరాలు, గగన్‌యాన్, చంద్రయాన్, ఆదిత్య, అంతరిక్ష రంగంలో మంగళ్‌యాన్, సెమికాన్. సెమీకండక్టర్ రంగంలో భారతదేశం, ఏ ఎల్ లో దిగ్విజయ మార్పు లతో పయనిస్తుందన్నారు. . ప్రతి పౌరుడు 5డిలకు (నిర్ణయం, అంకితభావం, భక్తి, క్రమశిక్షణ, వివక్ష (కాని) కట్టుబడి ఉండాలని , అన్ని రంగాలలో పురోగతిని సాధించడానికి అంతరాలను అధిగమిస్తూ ముందు కొనసాగాలన్నారు. . ప్రతి పౌరుడు 5 పీ లను (అభిరుచి, పట్టుదల, ఓర్పు, పనితీరు) కలిగి ఉండాలని. స్వాతంత్ర్య వేడుకతో పాటు మెడివిజన్ నిర్వహించే పెన్షనర్ల కోసం ఉచిత కంటి శిబిరం , బాలవికాస్ ఇన్స్టిట్యూట్ అధ్యాపకులకు సత్కారం జరిగింది.

## లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- పాఠశాల ఆవరణలో 100 మీటర్ల జాతీయ జెండా ఆవిష్కరణ**

**- పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**
మహనీయుల త్యాగఫలమే, నేడు యావత్ భారతదేశం, వాడవాడలా 79 వ, స్వతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగ జరుపుకోవడం, ఎంతో సంతోషాన్నిస్తుందని, సిలికాన్ వ్యాలీ టెక్నాలజీ, ప్రముఖ పారిశ్రామికవేత్త సిరీస్ దర్భ, బాలీవుడ్ నటుడు కమల్ కామరాజు లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత కన్నుల పండుగ జరిగాయి, ఈ వేడుకలకు శిరీష్ దర్భ, నటుడు కమల్ కామరాజు, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ, మాజీ ఐఏఎస్ మినీ మ్యాథ్యూ, అరవిందు చిన్ జీ, డాక్టర్ కైజర్ రాహుఫ్ లు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు,, అనంతరం పాఠశాల విద్యార్థులు, వివిధ విభాగాల్లో గెలిచిన, విజేతలకు బహుమతులు



ప్రధానం చేశారు, అదే విధంగా, పాఠశాల ఆవరణలో 100 మీటర్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలను నిర్వహించడంతో వారి తల్లిదండ్రులను మంత్రముగ్ధులు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజిత్ కుమార్, సంపత్ కుమార్, బ్రిడ్జ మోహన్, బాల్ రెడ్డి, శ్రీధర్, తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్

**యాచారం వెలుతురు ఆగస్టు 15:**
యాచారం మండల కేంద్రంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం గురించి పోరాటం చేసిన,ప్రాణాలు ఇచ్చిన వారిని స్వాతంత్ర ఉద్యమం గురించి ప్రజలను ఏకం చేసిన వివిధ రాజకీయ పార్టీ లా నాయకులను ఉద్యమంలో పాల్గొన్న యువతను, మహిళలను ప్రతి ఒక్కరి గుర్తు చేసుకొని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు పాండు రంగా రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, రవీందర్ గుప్త, సంతోష్ గుప్త, రామకృష్ణ,మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు విష్ణు రెడ్డి, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సపవత్ గణేష్ నాయక్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండా పురం నాగరాజు,కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ లా యూనివర్సిటీలో ఓబీసీ విద్యార్థులకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్ట్ 15:**
దేశవ్యాప్తంగా నేషనల్ లా యూనివర్సిటీలో 27% ఓబిసి విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చొరవ తీసుకొని నేషనల్ లా విశ్వవిద్యాలయాల్లో ఎల్ ఎల్ బి మరియు ఎల్.ఎల్.ఎమ్ ప్రవేశాల్లో ఓబిసి రిజర్వేషన్లకు కోటా కల్పించినప్పుడే దేశంలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇంచార్జ్ గోదా రవీందర్ పాల్గొన్నారు

## "ఓటు చోరీ"పై పోరాటానికి పెరుగుతున్న మద్దతు

**- పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొన్న ఇందిరాశోభన్**

**- ప్రజాస్వామ పరిరక్షణకు కలిసి రావాలని పిలుపు**



**హైదరాబాద్ వెలుతురుఆగస్ట్ 15:**
"ఓటు చోరీ"కి నిరసనగా తమ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన పోరాటానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. ఇందుకు సంఘీభావంగా గాంధీభవన్‌లో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో ఆమె పాల్గొన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని, డిజిటల్ ఓటర్ జాబితాను రూపొందించాలని రాహుల్‌గాంధీ చేస్తున్న డిమాండ్ పట్ల భారత ఎన్నికల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకై తమ అధినేత చేస్తున్న పోరాటానికి ప్రజలంతా కలిసి రావాలని ఇందిరాశోభన్ పిలుపునిచ్చారు. తాజాగా బీహార్‌లో తొలగించిన 65 లక్షల పైచిలుకు ఓట్లపై.. జిల్లాల వారీగా ఓటర్ల వివరాలను వైబ్‌సైట్లలో ఉంచాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించడంపై ఇందిరాశోభన్ హర్షం వ్యక్తం చేశారు. ఫోటో 9502403430 నెంబర్ వాట్సప్ లో ఉంది గమనించగలరు.



తూర్కయంజాల్ గ్రామంలో శుక్రవారం రోజున నాల్గవ శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక లక్ష్మీ పూజలు భక్తులచే చేయించబడినవి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యంజాల్
తూర్కయంజాల్ వెలుతురు ఆగస్టు 15:

## మంచాల మండలంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మంచాల రైతు వేదిక ఎదుట జాతీయ పతాకం ఎగుర వేసిన వ్యవసాయ అధి కారి శ్రీలత



ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం పై జాతీయ పతాకం ఎగుర వేసిన కార్యదర్శి వెంకటేష్



తహసీల్దార్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ వెంకట ప్రసాద్

**మంచాల వెలుతురు ఆగస్టు15:**
మంచాల మండలం 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంచాల తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ వెంకట ప్రసాద్ యంపిడిఓ కార్యాలయం ఎదుట యంపిడిఓ అధికారి అన్నారం బాల శంకర్ మంచాల రైతు వేదిక ముందు వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత మంచాల పోలీస్ స్టేషన్ లో సిఐ మదు జాతీయ పతాకం ఎగురవేశారు ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా ఆరుట్ల జిలా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు సిద్దగోని గిరిధర్ గౌడ్, తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుప్రియ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మోహన్ గౌడ్ యస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ చంద్రకాంత్ జాతీయ పతాకం ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ లు చీరల రమేష్ కావాలి శ్రీనివాస్ ఎద్మ నరేందర్ రెడ్డి ప్రజా సంఘాల నాయ కుడు కంబాల పల్లి భాస్కర్ వివిధ పార్టీల



యంపి డివో కార్యాలయం ఎదుట యంపిడిఓ బాల శంకర్

బిజెపిపార్టీ మండలం అధ్యక్షుడు నూకంరాజు ముదిరాజ్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న న్యూ లైఫ్ మినిస్ట్రీస్ సూర్యాపేట ఫౌండర్ రెవ డాక్టర్ సాంసన్ మామిడి**

**సూర్యాపేట, వెలుతురు ఆగస్ట్ 15:**
79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలకు న్యూ లైఫ్ మినిస్ట్రీస్ సూర్యాపేట ఫౌండర్ రెవ డాక్టర్ సాంసన్ మామిడి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం న్యూ లైఫ్ మినిస్ట్రీస్ సూర్యాపేట చర్చితో పాటు స్కూల్ హాస్టల్ వద్ద జాతీయ జండాను ఎగురవేసి జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రపంచ దేశాల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలో పాల్గొన్న వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. పిల్లలు వారు గెలుపొందిన ఆట పాటలలో బహుమతులను అందుకున్నారు. దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



మహబూబ్నగర్ జిల్లా లలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, గౌరవనీయ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ, ఎమ్మెల్యే చేతులమీద ఉత్తమ పిపి అవార్డును అందుకున్న కుక్కముడి సురేష్. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

**మహబూబ్నగర్ వెలుతురు ఆగస్టు 15:**

## రామన్నపేట పోలీస్ స్టేషన్లో జాతీయ జెండా ఆవిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 15**
ఉదయం 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని మన రామన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణం లో జాతీయ పతాకావిష్కరణ జరుపబడినది ఇట్టి కార్యక్రమంలో ఎన్. వెంకటేశ్వర్లు, సి ఐ డి.నాగరాజు, సీఐ సిబ్బంది ఎం.సురేందర్, ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ బి.కమలాకర్, ఎం. వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, కానిస్టేబుల్, రాఘవేంద్ర సిహెచ్ సత్యనారాయణ, రాంబాబు, డి.స్వామి, ప్రవీణ్, ప్రశాంత్ ఉమెన్ పి సి ఎస్ కవిత, స్వప్న, త్రివేణి తదితరులు పాల్గొన్నారు. అని ఎస్సై రామన్నపేట ఒక ప్రకటనలో తెలిపినారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 15**
టిఆర్ఎస్వీ నాయకుడు జెట్టి శివప్రసాద్ కుమారుని జన్మదిన వేడుకలు నల్లగొండ పట్టణ కేంద్రంలోని శివాంజనేయ ఫంక్షన్ హాల్ యందు జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన వెంట ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. జిల్లా నాయకులు కన్నబోయిన బలరాం, నాయకులు ఆవుల నరేందర్, వల్లే శేఖర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, సింగన బోయిన దశరథ, మోటె నరేష్, ఆవుల లక్ష్మీనారాయణ, చిన్నపాక రమేష్, చిప్పలపల్లి రవి, నల్ల సైదులు, కొండగడప చింటూ, బొల్లం రాజు, బొజ్జ కోటమ్మ, జడల శాంతి కుమార్, సాయి, వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ జెండా ఎగరవేసిన బీజేపీ నకరికల్ నియోజకవర్గ ఇన్చార్జ నకరికంటి మొగులయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస ఆగస్టు 15**



పట్టణ కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద 15th ఆగస్టు సందర్భంగా జాతీయ జెండా ఎగురవేస్తున్న బిజెపి నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నగర కంటి మొగులయ్య మరియు బిజెపి మండల అధ్యక్షులు బంద మధుకర్ రెడ్డి మరియు దావునూరి వెంకటేశం, వట్టి రమేష్ ఘట్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబి-జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 15**
రామన్నపేట మండలలోని సీనియర్ సివిల్ కోర్టు అవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మజీద్ అధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష లు పాల్గొని, జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ముందుగా హాజరైన ప్రతి ఒక్కరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితంగానే ఈ స్వాతంత్ర్యం వచ్చిందని, ఈ రోజు ఇంత సంతోషంగా వేడుకలు జరుపుకోవడానికి ముందు ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకోవాలని అన్నారు. వారు మనకి తెచ్చిన ఈ స్వాతంత్ర్యం వల్లనే ఈ వ్యవస్థ నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, యుపీఎస్ స్కూల్ విద్యార్థులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల అంతంపేట 79వ స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు టై మరియు బెల్టు షూలు ఇప్పించిన కంచుకట్ల సంపత్ ను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు.





**గట్టుప్పల్ వెలుతురు ఆగస్ట్ 15:**
నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని సుమారు 95 మంది విద్యార్థినీ విద్యార్థులు వున్నారు ఇట్టి విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని నావంతు కృషిగా ప్రభుత్వ పాఠశాలకు సహాయం చేస్తున్న విషయాలను అంతంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య తెలుసుకొని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ గారి దృష్టికి తేవడంతో పాఠశాల విద్యార్థులకు షూ, టై మరియు బెల్టులు సుమారు 30 వేల రూపాయల విలువ గలిగినవి అందజేశారు. విద్యార్థులు గ్రామస్తులు ఉపాధ్యాయులు కంచుకట్ల సంపత్ ను అనేక విధి విధాలుగా కొనియాడారు. మీరు అందించిన ఈ సహాయం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అంతంపేట గ్రామశాఖ అధ్యక్షులు ఐలయ్య మాజీ సర్పంచ్ శేఖర్ చందా వెంకటేశం ఐతగోని భుజంగం భీమనపల్లి రాములు మాజీఉప సర్పంచ్ నామాపురం మదగోని విజందర్ మాతంగి యాదయ్య మాతంగి ఆనంద్ సురిగి వెంకటేష్ గణేశ్ మహేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- అనంత చంద్రశేఖర్ గౌడ్

**చండూరు వెలుతురు ఆగస్ట్ 15:**
స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చండూరు మున్సిపాలిటీ అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చౌరస్తా లో జెండా ఎగురవేసి జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి స్వతంత్ర అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. భావితరాలకు వారు చేసిన త్యాగాలను గుర్తుండేలా చూడాలని వారి త్యాగాల వల్ల నే శుక్రవారం మనం బానిసత్వాన్ని విముక్తి పొంది స్వేచ్ఛగా తిరుగుతున్నాం అని చండూరు మున్సిపాలిటీ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేశ్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కలిమికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశం, కారింగు రామ్మూర్తి, పున్న ధర్మేందరు, బీనపల్లి శేఖర్, కల్లెట్లు మారయ్య, పన్నాల లింగయ్య, మహిళ అధ్యక్షురాలు పల్లవి, ఐతరాజు మల్లేష్, బెల్లంకొండ శేఖర్, మాస కృష్ణ, కృష్ణారెడ్డి, ఇరిగి వెంకటేశం, శ్రీను, జున్ను తదితరులు పాల్గొన్నారు.




## కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

- కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం
- -కేజీ కేఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య
- అనంతరం మల్లమ్మ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేత



**కేసముద్రం వెలుతురు ఆగస్టు 15:**
కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంగపురపు వెంకన్న మాతృమూర్తి గంగపురపు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి మల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య మాట్లాడుతూ...కేసముద్రం మండలం లో గత 15 ఏళ్ళ గా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం,ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,చీర స్వామి, మోడెం రాజు,వెంకన్న, గంధసిరి యాకాంబ్రం, కామ గాని సారయ్య, గంధసిరి బుచ్చి రాములు,బబ్బురు వెంకటమల్లు, బొమ్మగాని ఎల్లయ్య, గంధం వెంకన్న,గంధం శీను,బబ్బురు శీను, గంధసిరి స్వామి, సాంబయ్య,కందాల రమేష్,శ్రీకాంత్,గంధం వెంకటాద్రి,ఆకుల రంగయ్య,గంధం వెంకన్న,మారగాని యాకాంబ్రం,లింగాల రవి,షేక్ అజిత్,మోడం హర్షిత్,షేక్ సద్దాం,షేక్ ముజాహిద్,హరీష్, పూలమ్మ,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన సుర్వి యాదయ్య గౌడ్



**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 15:**
శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలోని లకారం లోని ఇసుక లారీల పార్కింగ్లో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఇసుక లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన ముఖ్య అతిథులు తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యాజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ గారు.. మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి దేశ ప్రగతి సాధించాలంటే ప్రతి ఒక్కరు నీతి నిజాయితీగా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరు పనిచేసినప్పుడే దేశం బాగుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు లింగన్న గౌడ్, యాదాద్రి జిల్లా జై ఇండియా అధ్యక్షులు గుండెబోయిన యాదగిరి యాదవ్ గుండెబోయిన యాదగిరి యాదవ్, వర్ధం నర్సింహా, గోపనబోయిన నగేష్ గుండు రాజ, ఇమ్రాన్, ఇస్మైల్ పంప్ చర్ షాప్ సుర్వి లింగస్వామి, శేఖర్ యాదగిరి ఊదరి మహేష్ యాదవ్ లారీ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మయిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద జెండా ఆవిష్కరణ




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 15**
79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బంది మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కోమ్మయిగూడెంలో జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర జాతీయ జెండా ఎగరేసిన వనం చంద్రశేఖర్


**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 15**



రామన్నపేట పట్టణ కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ కూడలి వద్ద మాజీ ఎంపిటిసి వనం చంద్రశేఖర్, తాజా మాజీ సర్పంచ్ పృథ్వీరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ డిసిహెచ్ఎస్ అవార్డు అందుకున్న చిన్న నాయక్

**రామన్నపేట వెలుతురు న్యూస్ అగస్ట్ 15**



వైద్య వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తూ జిల్లా వైద్య సేవల సమన్వయ కర్తగా (డీసీహెచ్ఎస్) గా పనిచేస్తున్న డాక్టర్ చిన్నా నాయక్ ఉత్తమ డీసీహెచ్.ఎస్ అవార్డు అందుకున్నారు. రామన్నపేట దవాఖానా సూపరిండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ చిన్ననాయక్ శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ డీసీహెచ్ ఎస్ అవార్డును శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనను పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియ చేశారు.



79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి గారి కరకమలములచే పతాకావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంనకు ఎంపీడీవో మాజీ ఎంపీపీ మాజీ సర్పంచులు పాలకవర్గ సభ్యులు కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది

**మునుగోడు వెలుతురు ఆగస్టు 15:**

## సంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గొల్ల భాస్కర్

**వారికి శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ టౌన్ -2 అధ్యక్షులు బసంతపూర్ రమేష్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి చెందిన గొల్ల భాస్కర్ భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ టౌన్ -2 అధ్యక్షులు బసంతపూర్ రమేష్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గొల్ల భాస్కర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ... వారి సేవా భావం, నాయకత్వం పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పడాలని కోరుకుంటున్నామన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.సాయి చరణ్



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సంధర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.సాయి చరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, డైరెక్టర్లు సుజాత, శంకర్ పాటిల్, మల్ రెడ్డి, అశోక్, శేఖర్, జఫ్ఫార్, కాంగ్రెస్ నాయకులు ఖాజా, నయీమ్, గౌస్, స్వామీ, గ్రీన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లామీయా అక్బర్ ఉల్ ఉలూమ్ మద్రాసా లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మద్రాసా అధ్యక్షులు సయ్యద్ మంజూర్ హుసేన్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము కరీంనగర్ కాలనీలో గల మద్రాసా ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ యందు శుక్రవారం రోజున ఉదయం 8 గంటలకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మద్రాసా ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ అధ్యక్షుడు సయ్యద్ మంజూర్ హుసేన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మద్రాసా నిర్వాహకులు విద్యార్థులచే దేశ భక్తి అంశంపై ఉపన్యాసాలు, గీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మద్రాసా కార్యవర్గ సభ్యులైన హాఫెజ్ అబ్దుల్ మాజిద్,సయ్యద్ మొహసిన్, సయ్యద్ జఫర్ హుసేన్ సహాబ్ ( పప్పు భాయ్ ), అబ్దుల్ కరీం, విద్యార్థుల కుటుంబ సభ్యులు, కాలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ చోరీ కేసును చేదించిన హద్నూర్ పోలీసులు

**- వివరాలు వెల్లడించిన హద్నూర్ ఎస్సై దోమ సుజిత్**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** జూలై 25న సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన నడిమి దొడ్డి అశోక్ యొక్క మోటార్ సైకిల్ స్ప్లెండర్ ప్లస్ నెంబర్ %ూ15ఖీ౧%8026ను వర్షం పడుతుండటం వల్ల తన చేను పక్కన గల రోడ్డుపై పార్కు చేసి పొలంలోకి వెళ్ళగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తన మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లుగా ఫిర్యాదు చేసినారు. ఈ విషయంలో హద్నూర్ ఎస్సై విచారణ చేపట్టి మోటార్ సైకిల్ ను దొంగలించిన వ్యక్తిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుజిత్ నేరస్థుని పూర్తి వివరాలు వెల్లడించారు. మోటార్ సైకిల్ ను దొంగలించిన వ్యక్తి బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి పేరు లక్ష్మన్, తండ్రి: దినేష్ అతను గత ఐదు నెలల నుండి బీదర్ నందు ఒక కర్మగారంలో పని చేసుకుంటూ నివసిస్తున్నాడు. అతనికి వచ్చిన కూలీ డబ్బులు సరిపోకపోవడం వలన ఏదైనా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని మోటార్ సైకిల్ ను దొంగలించినట్లుగా నేరస్తుడు తెలిపినాడు. కావున అతనిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ తెలిపారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

**వెలుతురు నారాయణఖేడ్ ఆగష్టు 15 :**



నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పద్మశాలి మహిళా విభాగం తరపున వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయమే శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం,మహా హారతి, సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం పురోహితులు వెంకటేశం పంతులు ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా పూజా కార్యక్రమాల అనంతరం పద్మశాలి మహిళా విభాగం నుండి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## జహీరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పాల్గొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం



బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ వారు భారతదేశానికి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం వచ్చి భారతీయులపై పెత్తనం చెలాయించారన్నారు. దేశ సంపదను కొల్లగొట్టడమే కాకుండా ప్రజల మాన ప్రాణాలను బలి తీసుకోవడంతో ఎందరో వీరులు తమ ప్రాణలను పణంగా పెట్టి దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించారన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది దేశ నాయకులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారన్నారు. మహాత్మ గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, పండిత్ జవహర్ లాల నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి వీరుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశం కోసం సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి



నర్సింలు, తంజిమ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, అధ్యక్షులు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు, ఉద్యమకారులు, బి ఆర్ ఎస్వీ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జహీరాబాద్ లో తిరంగ యాత్ర....



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండా పట్టుకొని నినాదాలు చేస్తూ, ప్లకార్డులు, త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని పట్టణ ప్రధాన రహదారుల వెంట తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల సంతోష్ మాట్లాడుతూ...ఆపరేషన్ సిందూర్‌లో మన సాయుధ దళాలు అద్భుతమైన ధైర్యం మరియు పరాక్రమాన్ని ప్రదర్శించాయని, సైనికులను గౌరవించేందుకు తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తెలిపారు.

**జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గొల్ల భాస్కర్ కు సన్మానం:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి చెందిన గొల్ల భాస్కర్ భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు పూల సంతోష్ వారిని హృదయపూర్వక శుభాకాంక్షలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పూల సంతోష్ మాట్లాడుతూ....వారి సేవా భావం, నాయకత్వం పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పడాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, విజేందర్ రెడ్డి, సుధీర్ భండారి, శ్రీనివాస్ గుప్తా, అశోక్ బెల్కారి, బొగ్గుల సంతోష్, శోభారాణి, అర్చన, శారద, రమేష్ రెడ్డి, సోమ అనిల్, నరేష్ పాటిల్, గడ్డం శ్రీధర్, అప్పం రమేష్, బస్వరాజ్, అఫ్జల్ దిల్దర్,అప్పం శ్రవణ్, మనీ కుమార్, సుధాం, నిర్మల, ఉమారాణి, సుచిత్ర, చందర్ గుప్తా, వెంకట్, జీవన్, దత్తు, అఖిలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కంగ్టి నూతన బదిలీపై వచ్చిన సిఐ వెంకట్ రెడ్డి ను సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం

**వెలుతురు నారాయణఖేడ్ ఆగష్టు 15 :** నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి సిఐ గా బదిలీపై వచ్చిన నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి వారికి శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం, వైస్ చైర్మన్ వై పండరి, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ, జిల్లా అధ్యక్షులు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మైనోద్దిన్ ఖురేషి, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింహులు,శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ.... రక్షకభటులు చట్టాలు పకడ్బందీగా అమలు చేసినప్పుడే నేరాలు తగ్గుతాయని, అప్పుడే ప్రజలకు భరోసా కలుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. వివిధ మండలంలోని గ్రామాలలో అల్లరి ముఖాలను గుర్తించి చట్టాలు



నేరస్తులకు ఏ విధంగా శిక్ష పడుతుందో వివరించినప్పుడే కొంత మేరకు నేరాలు జరగకుండా ఉండవచ్చునని ఆశా భావం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామాలలో దాతలను గుర్తించి విరాళాలు సేకరించి నేరాలు జరగకుండా సీసీ కెమెరాల కోసం ప్రయత్నం చేయాలన్నారు.సీసీ కెమెరాల వల్ల కొంతమేరకు నేరాలు అదుపు చేయడమే కాకుండా, నేరస్తులను సులువుగా పట్టుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. ప్రజలందరూ పోలీసు వ్యవస్థతో సమన్వయంతో ఉంటేనే ఏ సంఘటన అయిన ముందస్తుగా సమాచారం ఇచ్చి నేరాలు అదుపు చేయడంలో ఒక భాగం ప్రజలేనన్నారు.ఈ కార్యక్రమంలో కంగ్టి మండల అధ్యక్షులు శ్రీనివాస్,నాగల్గిద్ద మండల అధ్యక్షులు వినోద్ కుమార్, నిజాంపేట్ మండల అధ్యక్షులు దుర్గయ్య,న్యాల్ కల్ మండల అధ్యక్షులు నవీన్,న్యాల్ కల్ మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ప్రాణ త్యాగలతోనే దేశానికి స్వాతంత్రం

**- : ప్రిన్సిపాల్ సబితా స్వరాజ్**

**- ఏం ఆర్ హెచ్ ఎస్ పాఠశాలలో జరిగిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో హాజరైన డిఎస్పీ సైదా నాయక్...**





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:** దేశ స్వతంత్ర పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చెయ్యడం వల్లే 190 సం రాల ఆంగ్లేయుల పాలనకు చరమగీతం పడి 15 ఆగస్ట్ 1947 నాడు భారతదేశం స్వాతంత్ర దేశంగా అవతరించిందని మేధాడిస్ట్ రూరల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సబితా స్వరాజ్ అన్నారు. శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని ఏంఆర్ హెచ్ ఎస్ పాఠశాలలో దేశ 79వ స్వాతంత్రం దినోత్సవం వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సబితా స్వరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దేశ అభివృద్ధిలో అన్ని వర్గాల వారు ఎంతో కృషిచేసరని, మేధాడిస్ట్ రూరల్ హై స్కూల్ కి ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇక్కడ విద్య అభ్యసించిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, మీరు కూడా ద్యాసతో చదువుకోవాలని, పాఠశాలలో సైబర్ క్రైమ్ పై నిత్యం జహీరాబాద్ పోలీస్ శాఖ అవగాహన కల్పిస్తుందని, విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదువుకోవాలని, చదుకున్నవారికి మంచి భవిషత్తు ఉందని అన్నారు. కార్యక్రమంలో రేవ్ సుకుమార్ డిఎన్, సబితా స్వరాజ్, సబితా రాణి, సంతోషం, మాణిక్య రావు, సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే స్వాతంత్రం : ఎమ్మెల్యే

**వెలుతురు, కల్వకుర్తి ఆగష్టు 15 :** ఎందరో వీరుల త్యాగాల ఫలితం గానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో మున్సిపల్ కార్యా లయంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుప త్రిలో, వ్యవసాయ మార్కె ట్లో, వెల్దం డ మండల కేంద్రంలో, ఆమనగల్ పట్టణ కేంద్రంలో, కడ్తాల మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంతో మంది త్యాగ మూ ర్తుల ప్రాణ త్యాగం ఫలితమే ఈరోజు మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, పో రాట వీరుల సేవలను కొనియాడారు. మహనీ యులను ఆదర్శంగా తీసు కుని దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల పట్ట ణ ము ఖ్య నాయకులు, కాం గ్రెస్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నా రు.



## సత్తేగామ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత





**వెలుతురు నారాయణఖేడ్ ఆగష్టు 15 :** నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్తేగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బాయిని శ్రీనివాస్ స్కూల్ పిల్లల అవసరాల కోసం శుక్రవారం సౌండ్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంగమేశ్వర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్కూల్ పిల్లల కోసం సౌండ్ బాక్స్ లు అందజేసిన శ్రీనివాస్ని శాలువాతో ఘనంగా సన్మానించి పిల్లలచే థాంక్స్ చెప్పించారు. తమ స్కూల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఈ సౌండ్ బాక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, యువకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంఐఎం అధ్యక్షులు మొహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ ఆగష్టు 15 :**



నారాయణఖేడ్ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు, అమరవీరులకు వందనం అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ బిద్దర్ చౌరస్తా వీర జావనుల అమరవీరుల స్తుపం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు ఆగస్ట్ 15:**
జహీరాబాద్ పట్టణంలో బిద్దర్ చౌరస్తా దగ్గర అమర జావన్లా స్తుపం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వివిధ కుల సంఘల నాయకులు అమర వీరులను స్మరిస్తూ మరియు వారికి నివాళులు అర్పించి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండాను ఎగర వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు దేవరాజ్,అశోక్,అడివప్ప,కలయ్య స్వామి,విగ్రహ స్తాపకులు బొయిని గోపాల్,మాదినం శివప్రసాద్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ మహమ్మద్ ఇమ్రాన్,ప్యార్ల నాగేష్, ప్యార్ల దశరథ్,మహింద్రా కార్మికులు ప్రవిణ్,రవికుమార్, ఖాదిర్,భుపాల్ గౌడ్,కృష్ణ గౌడ్,చంద్రయ్య,బసప్ప,రాధాకృష్ణ తదితరులు ఈ కారిక్రమంలో పాల్గొన్నాడం జరిగింది.

## బొమ్మరాశిపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**వెలుతురు కల్వకుర్తి ఆగస్టు 15:**
ఉర్కొండ మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేసి, ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, యువత, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మునుగోడు పాలకవర్గం మరో ఆరు నెలలు పదవి కాలాన్ని పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం



**మునుగోడు వెలుతురు ఆగస్టు 15:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మునుగోడు పాలకవర్గం మరో ఆరు నెలలు పదవి కాలాన్ని పొడిగించిన సందర్భంగా మునుగోడు సంఘ కార్యాలయ ఆవరణంలో సంఘ అధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు డైరెక్టర్ల తో కలిసి ముఖ్యమంత్రి కి మరియు వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ మంత్రి కి మరియు జిల్లా మంత్రివర్యులకు మరియు మునుగోడు శాసనసభ సభ్యుల కి పాలాభిషేకం చేసి ధన్యవాదములు తెలియజేశారు.

## శ్రీవెంకటేశ్వర కాలనీలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన చిందం నరసయ్య

**కరీంనగర్ జిల్లా వెలుతురు ఆగస్టు 15:**



శ్రీ వెంకటేశ్వర కాలనీ

తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఐతం వెంకన్న , చిందం అంజి , చిందం మహేష్ మృత్యుంజయం , మధు , అనంతరెడ్డి , జాప భూ0రెడ్డి, బొంతల రాణి , శోభ , ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ కాలనీవాసులు, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...



కిసాన్ నగర్

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కిసాన్ నగర్ లోని స్థానిక రవీంద్ర చారి క్లినిక్( కపిశ్వర మెడికల్ షాప్) దగ్గర ఉదయం కాలనీవాసులు, సీనియర్ సిటిజన్స్ తో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీలో ఉన్న సీనియర్ సిటిజన్స్ జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్రం కోసం అమరులైన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు . అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు

## హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి కార్యాలయంలో..



హౌసింగ్ బోర్డ్ కాలనీ

కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని బిజెపి పార్టీ ఆఫీసులో కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోట సాగర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు , పెద్దలు, బీజేపీ నాయకులు రంగనాయకుల శ్రీనివాస్,ఊసుస్కామల్ల సంజీవ్ బాసబత్తుల మహేష్, సాయి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18, 19న జేపల్లిలో బోనాల వేడుకలు

**-భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలి**

**వెలుతురు,చారకొండ/కల్వకుర్తి 15 ఆగస్టు :**
చారకొండ మండలం లోని జేపల్లి గ్రామంలో బోనాల వే డుకలు వైభవంగా నిర్వహిస్తున్న ట్లు గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీ సోమవారం పోచమ్మ బోనాలు, 19వ తేదీ మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని వ్యవసాయ క్షేత్ర సమీపంలో ఆహ్లాద వాతావర ణం మధ్య అమ్మ వార్లు కొలువుదీ రింది. ఏటా వంగూర్ బోనాల పండ గ తర్వాతే వివిధ గ్రామాల్లో బోనాల వేడుకలు నిర్వ హించడం ఆనవా యితీ వస్తోంది. బోనాల వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరానుండ డంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేస్తు న్నారు. హైదరాబాద్ తో పాటు వివి ధ ప్రాంతాల్లో ఉన్న గ్రామ ప్రజలు బోనాల పండుగకు పెద్ద ఎత్తున హా జరై విజయవంతం చేయాలని ఆల య కమిటీ సభ్యులు, గ్రామస్థులు, యువత కోరుతున్నారు.

**నేడు చెన్నయ్య స్వామి వడ్లపార్షం**
ఈనెల 16వ తేదీ అనగా నేడు శనివారం జూపల్లి శివారు ప్రాంతంలోని శ్రీ చెన్నయ్య స్వామి దేవాలయం దగ్గర పురాతన ఆనవాయితీ ప్రకారం వడ్లపార్షం జరుగుతుంది. గ్రామప్రజలందరూ స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమం, ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు తెలిపారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 15:**
మాధవ సేవా సమితి, కరినగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కేశవ నిలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సిఏ డి. నిరంజనాచారి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది తమ జీవితాల త్యాగఫలం వల్ల స్వాతంత్రం సిద్ధించిందన్నారు. 1947 ఆగస్టు 14 కు ఆగస్టు 15 మధ్య జరిగిన అకృత్యాలు, ఒక మతంపరంగా వేరుగా దేశం విడిపోయినందున హిందూ కుటుంబాలకు జరిగిన నష్టం వర్ణించరానిదన్నారు. అలాగే ఈ ప్రోగ్రాం కు వక్తగా పాల్గొన్న ఆదరణీయ విభాగ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ భారతీయ జీవన విధానం, జీవనశైలి, భారతీయ సంస్కృతి, కట్టుబొట్టు, భాష, భూషణము, సమరసత, స్వదేశీ మొదలగు అంశాల విశ్లేషణ చేస్తూ ఐదు సంవత్సరముల పిల్లవాడి, తండ్రి ఒక స్వామీజీ వద్ద జరిగిన సంభాషణము కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. మన పిల్లలకు ధర్మాన్ని బోధించడమే కాకుండా అందులో ఎలా జీవించాలనే విషయాన్ని చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాననీయ నగర సంఘచాలక్ శ్రీనివాస్ రెడ్డి , మాధవ సేవా సమితి అధ్యక్షులు శ్రిఏ డి.నిరంజనాచారి , ప్రధాన కార్యదర్శి కామారపు ప్రసాద్ , సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్ ,కొల్లగిరి సదాశివరెడ్డి మరియు సంఘ జేష్ఠ ష్కార్యకర్తలు, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...

**- తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి.**



**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 15:**
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి సూచించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రామక్రిష్ణకాలనీ లో గ్రామస్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ సెల్ ఫోన్ లకు అతుక్కుపోయి సమయం వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడ ను ప్రారంభించారు.నిర్వాహకులు రే వెల్లి రవి,భూతం శ్రీకాంత్, భూతం రాకేష్,కళ్లెం అజయ్, కిన్నెర శ్రీనివాస్ లను అభినందించారు.గ్రామపంచాయితీ లో జాతీయ జెండా ఎగురవేసివేడుకల్లో పాల్గొన్నారు. గ్రామం లోని శివారు ప్రాంతంలో సీపెల్లి మద్విరాజ్ నిర్వహిస్తున్న గోశాలను సందర్శించి, అక్కడ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..



**వెలుతురు, కల్వకుర్తి ఆగస్టు15 :**
కల్వకుర్తి నియోజ కవర్గ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీల్లో మువ్వన్నెల జెం డా రెపరెపలాడింది. ఆయా ప్రాం తాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రము ఖులు, ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్ప ణ చేశారు. ఈ సందర్భంగా మహ నీయుల విగ్రహాలు, చిత్రపటా లవద్ద పలువురు నివాళు లర్పించా రు.చారకొండ మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి మల్లేష్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుడు మహేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు జైపాల్ నాయక్, గ్రామస్థ లు యువత, అంగన్ వాడి టీచర్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొ న్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతీ పౌరుడు కృషి చేయాలి

**జహీరాబాద్ టౌన్ - 2 బీజేపీ అధ్యక్షులు రమేశ్ రెడ్డి బసంతపూర్**






**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అల్లీపూర్ లో భారతీయ జనతా పార్టీ నాయకులు జాతీయ పతాక ఆవిష్కరణతో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ టౌన్ – 2 బీజేపీ అధ్యక్షులు రమేశ్ రెడ్డి బసంతపూర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పతాక ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన తీరంగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతీ పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో వారితోపాటు గొల్ల భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, సుబాష్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, జ్యోతి పండాల్, నరేష్ పాటిల్, సోమ అనిల్, టేకూరి వెంకట్, జీవన్ జైన్, కె. సంతోష్, శ్రీనివాస్ గుప్తా, దుర్గేష్, దట్టు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి , భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి గారు రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య








సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ , సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకాలు అందుకున్న డీఎస్పీ ఎంపీడీవో ఎస్ఐలు**



**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు15:-**

మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి నరేందర్ గౌడ్ పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ గణేష్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సతీష్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ బాలికల బాలుర తూప్రాన్ పరిధిలోగల గురుకుల పాఠశాలలు వివిధ కార్యాలయాలలో ఆయా గ్రామాలలో జెండా ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేసుకొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ కు ఎస్సైలు శివానందం మరియు యాదగిరికి ఎంపీడీవో సతీష్ కు తూప్రాన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రాజు,దుర్గేష్ మున్సిపల్ సిబ్బంది ఇర్ఫాన్ లకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు కింద ఎంపికైనారు.జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రామాయంపేట ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ల చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు పొందారు.

## యావాపూర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా తూప్రాన్ వెలుతురు న్యూస్ ఆగస్టు15:**



మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావపూర్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ యువకులు గ్రామస్తులు జరుపుకున్నారు.గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధిని శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య,గణతంత్ర వేడుకలలో అవసరమైన సౌండ్ సిస్టంను నాయకుడు సంఘ సేవకుడు కుతాడి నరసింహులు ప్రాథమిక పాఠశాల సిబ్బందికి విరాళంగా అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఎంజాల స్వామి మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామంలో అసౌకర్యంగా ఉన్న ప్రతి చోట నేనున్నానంటూ కావలసిన వనరులను సమకూరుస్తూ సహాయాన్ని అందిస్తున్నాడని గ్రామ నాయకుడు నర్సింలును అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి స్వామి,రామస్వామి,శంకర్ రెడ్డి,బిక్షపతి, నాగరాజు, బక్కని లక్ష్మణ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉచిత ప్రసాదం ప్రారంభం



**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు15:**

నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ముందడుగు వేసి తనదైన శైలిలో ప్రత్యేకత చాటి ఉచితంగా ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం విజయవంతంగా ప్రారంభించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను అనుసరించి,శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాచారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ రవీందర్ గుప్త మరియు ధర్మకర్తలచే భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సుధాకర్ ధర్మకర్తలు శ్రీ సంతోష్ రావు,శ్రీనివాస్,కొత్తపల్లి శ్రీనివాస్, ఉష రాజశేఖర్ శర్మ,అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా ఆలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని చైర్మన్ రవీందర్ గుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమీన్‌పూర్ వెలుతురు ఆగస్టు 15:**



భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నారాయణ రెడ్డి కాలనీ, ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్, బీరంగూడ శివాలయం X రోడ్ కమాన్, ఇందిరమ్మ కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి.**

**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు 15 :**



మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.మెదక్ జిల్లా కలెక్టర్



రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు,ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి అధ్వర్యములో రూపొందించబడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసిందని.మన ఆకాంక్షలను అర్థం చేసుకొని,మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నామని,భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతూ ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలనా రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా,రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగిందని 500 రూపాయలకే వంట గ్యాస్ అందిస్తున్నామని,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక ధర దుకాణాలలో జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని కార్డులలో పేర్లను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగిందని,వీరికి సెప్టెంబర్ 2025 మాసంలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులను మరియు పాఠ్య పుస్తకాలను మరియు నోట్ పుస్తకాలు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల విద్యార్థులకు కూడా నోట్ బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు హాస్టల్ లలో డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయని మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి అర్జీలు సేకరించడం జరిగిందని ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నామని తెలిపారు.జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగిందని,ఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని,ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా 110.53 కోట్ల రూపాయలతో 7758 మహి సభ్యులకు చిన్న తరహా వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం జరిగిందని,వడ్డీ లేని రుణాల కింద 10 వేల 574 మహిళ సంఘాలకు 21.69 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ మంజూరి చేయడం జరిగిందని తెలిపారు.ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగిందని,మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంబించడం జరిగిందని,విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించడం జరిగిందని, శాంతిభద్రతల పరిరక్షణలో నేరాలు నిరోధించడంలో రహదారుల ప్రమాదాల నివారణలో మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందబోతుంది

- **స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు**
- **స్వతంత్ర ఫలాలను బావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**
- **కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు ఆగస్టు 15:**

79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మునుగోడు నియోజకవర్గం నలుమూలల నుండి నుండి హాజరైన కార్యకర్తలు నాయకులు

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్....

ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందించాలి

ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా మనకోసం మన దేశం కోసం పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది

దేశ స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు

దేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది



బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది

స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరి పైన ఉంది

# క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి ఆర్కిటెక్ట్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

- **పాఠశాల భవనాలు దేవాలయాలు గా ఉండాలి**
- **ప్రతి పాఠశాలను సర్వే చేసి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలి**
- **ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా పాఠశాల భవనాలు ఉండాలి**
- **కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు వెలుతురు ఆగస్టు 15:**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ



పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు... దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు... మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శుక్రవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి గారితో కలిసి మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్, నారాయణపూర్, చౌటుప్పల్ మండల కేంద్రాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ను పరిశీలించారు.. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలు గా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామన్నారు... ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని... వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని అభిప్రాయపడ్డారు.. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలల ను ఆర్కిటెక్ట్ మురళి గారికి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు రాజగోపాల్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు పాఠశాలను పరిశీలించిన వారిలో ఆయా మండలాల స్థానిక నాయకులు ఉన్నారు..

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 15:**

అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రి జిల్లా ప్రజలకు తన సందేశం ద్వారా వినిపించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం ఏ, ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి పూర్తి ప్రసంగం

### 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశం15 ఆగష్టు, 2025- నల్లగొండ.

తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర.. తొలి, మలి దశల ఉద్యమంలో.. అలుపెరగక పోరాడిన నా నల్లగొండ పోరు కెరటాలకు, స్వేచ్ఛా పిపాసులకు, ఆత్మగౌరవ పతాకాలకు, త్యాగధనులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరుల కుటుంబాలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, కర్షక, కార్మిక, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు,79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేస్తున్నాను. రెండు శతాబ్దాలపాటు జరిగిన మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నవయువకులు ఉరికొయ్యలనెక్కారు, చెరసాలల్లో బంధీలు చేయబడ్డారు, ఒకవైపు శాంతియుత పోరాటం, మరోవైపు గెరిల్లా యుద్ధతంత్రాలు, మిలటరీ ఆపరేషన్లతో బ్రిటీషువారితో ఊపిరి సలపని పోరాటాలు చేశారు.. ఈ దేశ బానిస సంకెళ్లను తెంచిన ఎందరో పోరాట యోధుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్,భగత్ సింగ్, జవహర్ లాల్ నెహ్రూ, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ఎందరో మహనీయుల పోరుఫలితం ఈనాటి మన స్వాతంత్ర్యం. భారత రాజ్యాంగ శిల్పంలో ప్రపంచంలోని మానవతా సూత్రాలన్నీ ఇమడ్చడమే కాదు, భారతదేశాన్ని..ప్రపంచపటంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన ఘనత మనబాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ గారిది. వారి స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నసత్యాన్ని మనమంతా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. "మనం చేసేది పోరాటం, మనం తెచ్చేది స్వాతంత్ర్యం అది మన జన్మహక్కు" అని చెప్పిన మహా కవి దాశరథి గారి మాటలను నిజం చేస్తూ.. దశాబ్దాల ఉమ్మడి పాలనకు విముక్తి కల్పిస్తూ..మన పోరాటాన్ని గౌరవిస్తూ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘట్టంలో శ్రీమతిసోనియాగాంధీ గారికి ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురయ్యాయో మీకందరికి తెలిసిన విషయమే.. అయినప్పటికి తల్లిమనసుతో మన పోరాటాన్ని అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. దశాబ్దాల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారికినా తరపున, నల్గొండ ప్రజల తరపున, యావత్ తెలంగాణ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నల్గొండ అంటే పేరు కాదు, న్యాయమైన పోరాటానికి, ధర్మం కోసం నిలబడే ధైర్యానికి సత్యం కోసం పిడికిలెత్తే తెగింపుకు నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు అన్యాయంపై తిరగబడే పోరాటానికి ప్రతీక ఆనాటి సాయుధ పోరాటం నుంచి నేటి శ్రీకాంతాచారి అమరత్వందాక

### మనదంతా సత్యధర్మాణ్వేషనే.. మనమంతా నల్గొండ బిడ్డలుగా గర్వపడుదాం..

నల్గొండ బిడ్డలమని ఎలుగెత్తి చాటుదాం. నల్గొండ స్ఫూర్తిని, పోరాటాన్ని అణువణువు పునికిపుచ్చుకొని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం.. ఆనాడు నేనుమంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన సంగతి మీ అందరి మదిలో ఉన్నదే.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆనాడు కొండా లక్ష్మణ్ బాపూజీ, మర్రి చెన్నారెడ్డి, మొన్నటి ఉద్యమంలోమీ నల్లగొండ బిడ్డ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిమాత్రమే తెలంగాణ రాష్ట్రం కోసం నిజాయితీగా మంత్రి పదవులను వదిలిపెట్టిన సంగతి మీ అందరికి తెలిసిందే. నీకు "పదవి కావాలా, ప్రజలు కావాలా"అనే సందర్భం ఎదురైనప్పుడు.. నాకు నా ప్రజలే కావాలని స్వరాష్ట్రం కోసం 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భం మీ యాదిలో ఉన్నదే. ఆ పోరాటం నాకు నేనుగా చేసింది మాత్రమేకాదు, నల్లగొండ గడ్డ నేర్పిన శౌర్యం, నల్లగొండ బిడ్డలుగా మీరంతా ఇచ్చిన ధైర్యం. "ధీరత్వం, శూరత్వం, తెగింపు, త్యాగాల పుట్టినిల్లు ఈ గడ్డ" "ప్రశ్నించకపోతే జవాబు దొరకదు... ప్రయత్నించకపోతే విజయం దక్కదు." నేటి మన స్వేచ్ఛా వాయువుల వెనుక దాగి ఉన్న నాటి సాయుధ రైతాంగ పోరాట అమరవీరులు, మన నల్లగొండ బిడ్డల త్యాగాలు నేడు గుర్తు చేసుకోవాల్సిన అవశ్యకత ఉన్నది. గేయాలు.. గాయాలతో మన గడ్డ చరిత్ర సమస్తం పోరాటాల మయమే. "తిండి కోసం పోరు, జాగ కోసం పోరు, అస్తిత్వం కోసం పోరు, ఆత్మాభిమానం కోసం పోరు, జలం కోసం పోరు, జనం కోసం పోరు. స్వయంపాలన కోసం పోరు, పోరాడకుండా మనకు ఏది సులువుగా దక్కలేదు. అందుకే నల్లగొండ అంటేనే పోరు గడ్డగా పేరుగాంచింది. " పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా దేశానిది" అని చెప్పిన కాళోజి గారి మాటలు నాలో ఎప్పుడు స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి. ఈ గడ్డ మీద నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే..ఈ గడ్డ రుణం తీర్చుకునే భాగ్యం నా ప్రజలు కల్పించారు. ఎన్నటి రుణబంధమో కానీ ఈ ప్రాంత ప్రజలు నన్ను ఎప్పుడూ ఆశీర్వదిస్తూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవి వదిలి ఇదే క్లాక్ టవర్ దగ్గర ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే.. వీరతిలకం దిద్ది.. పోరు చేయి బిడ్డ అని హారతి పట్టి వెన్నంటే నిలిచిన ఆ ఉద్వేగ భరిత క్షణాలు నా



మదిలో మెదులుతూనే ఉంటాయి. అట్లాంటి మీకు నేను ఏమిచ్చినా.. ఎంత చేసినా తక్కువే.. మీ పాదాలకు ప్రణమిల్లుతూ నమస్కరిస్తున్న. ప్రజా ప్రభుత్వం గనుక 10 ఏళ్ల ముందు నుండి ఉండి ఉంటే తెలంగాణ స్వరూపం మరోళ ఉండేది. 20 నెలల నుండి సాగుతున్న పాలన 10ఏళ్ల నుండి ఉంటే తెలంగాణ ప్రపంచంలోనే గొప్ప వృద్ధి రాష్ట్రంగా నమోదుఅయ్యేది. అందుకేనేమో మహాకవి కాళోజీ గారు ముందే హెచ్చరించారు.."అన్నపు రాసులు ఒక చోట.. ఆకలి మంటలు ఒకచోట.. హంస తూలికలు ఒకచోట.. అలసిన దేహాలొకచోట.. సంపదలన్నీ ఒక చోట.. గంపెడు బలగంబొకచోట"అన్నార్థులు - అర్ధ పుష్టి కలిగిన వారి గోస గురించి నాటి ప్రభుత్వ పెద్దలకు పట్టలేదు.. వారి బంధు బలగాన్ని మాత్రమే చూసుకున్నారు. ఈ ప్రాంత కవి సుద్దాల హనుమంతు ఆనాడే అన్నడు.. "ఎన్నో ఆశలతో చెమటోడ్చి దున్నుకున్న బంజరు భూమి కన్నుగుట్టి మాయపన్ని తన్నిగుంజుకునే భూస్వామి.. అన్నా నీవు కన్న కలలు వ్యర్థమాయేగదా" అని.. ధరణి తెచ్చి అన్నదాతను ఆగంచేసినారు. కావాల్సిన వారికి అడిగినకాడా జాగా ఇచ్చుకున్నారు.. పేదల నోట్లో మట్టి కొట్టి వాళ్ళు విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ జిల్లా నుంచి విద్యాశాఖా మంత్రి గత ప్రభుత్వంలో ఉన్న విద్య గురించి పట్టించుకున్న పాపానపోలేదు. ఎంతో ఖ్యాతి గడించిన మహాత్ముని పేరు మీద ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏనాడు కాలమోపలేదు. మళ్ళీ నేను స్వరాష్ట్రంలో మంత్రి అయిన తర్వాతనే యూనివర్సిటీకి పూర్వవైభవం తెచ్చేందుకు శ్రీకారం చుట్టాం. ఇదంతా నాణానికి ఒకవైపే.. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండకు జరిగిన అన్యాయమే గత పదేండ్లలోనూ జరిగింది. విద్యా, వైద్యం, సాగునీరు, తాగునీటి సౌకర్యాల కల్పనలో తీవ్రమైన అన్యాయం జరిగింది. పదేండ్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిదిద్ది నల్లగొండను బంగారుకొండగా మార్చాలనే సంకల్పంతో.. నేను, జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులందరం సమిష్టిగా కృషి చేస్తున్నాం. ఈ క్రమంలోను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంప్రజల్ని పీడిస్తున్న సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే సదాశయంతో.. అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించాం. ఈ దేశ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించేలా కులగణన చేశాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కంకణం కట్టుకున్నాం. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. దేశంలో బీసీల న్యాయమైన వాటాకు మార్గం చూపెట్టిన రాష్ట్రంగా తెలంగాణను నిలుపుతాం. ఇందిరమ్మ రాజ్యంలో.. పేదల జీవన ప్రమాణాలు పెంచి.. వారి ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చాలనే సంకల్పంతో.. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. అమలు చేసే ప్రతీ పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరాలనే ఆలోచనతో ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నాం. ఒకవైపు సంక్షేమం - మరో వైపు ప్రగతి చోదక మంత్రంతో ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో "పేదరికాన్ని తరిమేసి.. ప్రతీ ఇంట్లో ప్రగతిని నింపాలని" కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగానేరాష్ట్ర అభివృద్ధికి జీవనాడులైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. రోడ్లు బావుంటే.. రాష్ట్ర అభివృద్ధి ముఖ చిత్రమే మారిపోతుంది. అందుకే నా R&B శాఖ ద్వారా HAM (హైబ్రిడ్ యూన్యుటీ మోడ్) రహదారులను నిర్మిస్తున్నాం. "Connecting people, enabling growth, and shaping the future of Telangana"(ప్రజలను రహదారులతో అనుసంధానించడం, రాష్ట్ర అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు తెలంగాణ భవిష్యత్తుకు రూపకల్పన చేయడం)అనే ఆశయంతో మేం ఈ %నూవీ% మోడల్ రహదారులను నిర్మిస్తున్నాం. మూడు దశల్లో నిర్మించే HAM రహదారుల నిర్మాణంలో మొదటి దశలో ఒక్క రోడ్లు%ఁ%భవనాల శాఖ ద్వారానే17 ప్యాకేజీలలో..6,478.33 కోట్ల రూపాయలతో5,190 కిలోమీటర్ల రోడ్లనుఅభివృద్ధి చేస్తున్నాం. ఇందులో జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్లు,మండలాల నుండి జిల్లాలకురెండు వరుసల రోడ్లు, మరియు గ్రామాలను కలుపుతూ అన్ని వాతావరణాలకు అనుకూలమైన రోడ్లను బలోపేతం చేయడమే మా వ్యూహాత్మక ప్రణాళిక. ఒక పక్క HAM రోడ్లను నిర్మించడంతో పాటురాష్ట్రంలో ఇప్పటికే ఉన్న జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి కోసం 8 సార్లు సంబంధిత కేంద్ర మంత్రివర్యులను కలవడం జరిగింది. "Reliable Roads, Reduced Risks"అనే



నినాదంతో ప్రజలకు మెరుగైన రహదారులు అందించాలని అహర్నిశలు శ్రమిస్తున్నాం. "కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అంటే కామన్ పీపుల్ కు సింబల్". అందుకే సామాన్యుల దైనందిన జీవితాలను భారంగా మార్చుతున్న సమస్యలకు అభయహస్తం ద్వారా పరిష్కారం చూపిస్తున్నాం. మా ప్రభుత్వం "రాజకీయ విమర్శలకన్నా.. నిరుపేదల ఆకాంక్షలనే సీరియస్" గా తీసుకుంటుంది. అందుకే మా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్ని నిరుపేదల సెంట్రిక్ గానే ఉంటాయి.

### మహాలక్ష్మి పథకం :



"చేతికి అన్ని వేళ్లు సమానంగా ఉండవని మన పెద్దలు చెబుతుంటారు". అలాగే సమాజంలో అందరి ఆర్థిక పరిస్థితులు ఒకేలా ఉండవని గ్రహించిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది. మహాలక్ష్మీ పథకంలో భాగంగా రాష్ట్రంలో.. ఆడపడచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నాం.
మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకునా అక్కాచెల్లెళ్ళు 5 కోట్ల 60 లక్షల ఉచిత ప్రయాణాలు చేస్తేఅందుకుగాను 249 కోట్ల 18 లక్షల రూపాయలను నా అక్కాచెల్లెండ్లకు మిగిల్చామనే సంతృప్తికంటే గొప్పది మరేది లేదని నేను భావిస్తున్నాను.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ :

పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నాం. 5 లక్షల రూపాయలు ఉన్న పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలో 37 వేల 211 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. అందుకు గాను 105.33 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

### ఇందిరమ్మ ఇండ్లు :

గృహమేవ సుఖతీర్థం అన్నారు మన మహనీయులు. అంటే ఇల్లే ఒక పుణ్యక్షేత్రం అని దానర్థం. గత పదేండ్లు ఇండ్లకోసం మీరంతా కళ్ళలో ఒత్తులు వేసుకొని చూసారు.. కానీ ఆశ నిరాశ అయినట్టు ఎవ్వరికి సొంతిల్లు నిజం కాలేదు. అందుకే మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నది. ఈ ఒక్క సంవత్సరంలోనే నియోజకవర్గానికి 3 వేల 500 గృహాల చొప్పున 19 వేల 526 గృహాలు నిర్మించ తలపెట్టాం. ఇప్పటి వరకు 4 వేల 300 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పటికే 28 కోట్ల 20 లక్షల రూపాయలు లబ్దిదారులకు జమచేయ చేయడం జరిగింది.

### మహాలక్ష్మి పథకం (గ్యాస్ సబ్సిడీ) :

నానాటికీ పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజలపై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం క్రింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పటి వరకు 2 లక్షల 51 వేల 615 మంది వినియోగదారులకు 10 లక్షల 896 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 28 కోట్ల 95 లక్షల రూపాయలు సబ్సిడీ అందించింది.

### కొత్త రేషన్ కార్డులు :

గత ప్రభుత్వంలో రేషన్ కార్డు కావాలంటే క్షీరసాగర మథనం చేయాలన్నంత కష్టంగా ఉండేది. కానీ మన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చాక మీ ఇంటికే రేషన్ కార్డులను అందిస్తున్నది. జిల్లాలో ఇప్పటి వరకు 65 వేల 276 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. అంతేకాదు, ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులలో అదనంగా 82 వేల 364 యూనిట్లు కొత్తగా చేర్చడం జరిగింది.

### గృహజ్యోతి పథకం :

"కరెంటు బిల్లులు పేదల జేబులకు చిల్లులు వేయరాదన్న సదుద్దేశంతో.."200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. ఈ పథకం క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 43 వేల 175 మంది అర్హులైన గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగింది. అందుకుగాను ప్రభుత్వం 110 కోట్ల 43 లక్షల రూపాయలు సబ్సిడీ అందజేసింది.

### రైతు రుణమాఫీ

"రైతుకు రుణం అంటే రణం (యుద్ధం) లాంటిదే.." అప్పులకు వడ్డీలు పెరిగి పండిన పంటంత అప్పులకే పోతే రైతు బ్రతుకేదెట్లా అని ఆలోచించి రైతు రుణమాఫీ పథకం అమలు చేస్తున్నాం. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో.. 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రైతుల ఇంటికి పండగను తెచ్చింది. రైతు రుణమాఫీ పథకం క్రింద జిల్లాలో2018 సంవత్సరం డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ లోపు రుణాలు తీసుకున్న2 లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044.83 కోట్ల రుణ మాఫీ చేశాం.

### నీటిపారుదల రంగం :

తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఒక మాటచెప్పిండు.. "రైతులకు నీళ్లు ఇస్తే తెలంగాణ కన్నీళ్లు ఆగుతయి అన్నడు".వారు చెప్పిన మాట ఇంకా నా హృదయంలో తడిగానే ఉంది. అందుకే నేను మంత్రినైన తర్వాత జిల్లాలో సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేస్తున్న. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు రిజర్వాయర్ పనులు పూర్తి చేసిగౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించుకున్నాం. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ ద్వారా 4 నియోజకవర్గాలు, 7 మండలాలు, 94 గ్రామాలకు సాగునీరు మరియు 107 గ్రామాలకు త్రాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్ట్ క్రింద 10 వేల 100 ఎకరాలకు కొత్త ఆయకట్టును సాగులోనికి తీసుకురావడం జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా 17 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో నీరు నింపడం జరిగింది. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడానికి పంప్ హౌస్ నిర్మాణం పూర్తి అయ్యింది. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నెట్వర్క్ సిస్టమ్ పనులు పురోగతిలో ఉన్నాయి. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద 24 వేల 886 ఏకరాలకు ఆయకట్టును పెంచటానికి రూ.664.80 కోట్ల రూపాయలకు పరిపాలన ఆమోదం పొంది పనులు పురోగతిలో కలవు. కేశవాపురం %ఁ%కొండ్రపోల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులకు గాను 75.93 కోట్లు, బొత్తలపాలెం - వాడపల్లి-వీర్లపాలెం, తోపుచర్ల, దున్నపోతులగండి-బాలేనపల్లి-చాంప్లా తండా స్కీమ్ లకు రూ.275.13 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి.

### ఎస్సీఆర్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం :

3 లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్సీఆర్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు 12 వేల 454 ఎకరాల భూసేకరణ జరిగింది. దీని కోసం 66 కోట్ల 12 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ బారి నుండి రక్షించడం మరియు 14 మండలాలకు సాగు నీరు, 200 గ్రామాలకు త్రాగునీరు అందించాలని ముందుకు సాగుతున్నాం.

### SLBC ప్రాజెక్టు :

అందుకే SLBC ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నేను చేయని భగీరథ ప్రయత్నం లేదు..ఎవరైనా మంచి చేయాలనుకున్నప్పుడు జరగరానిది జరిగితే సానుభూతితో రెండు మంచి మాటలు చెబుతరు. కానీ, ఇల్లు కాలితే పేలాలు ఏరుకొని బుక్కుదామని చూసేవారు కూడా ఉంటారని SLBC సంఘటన జరిగిన తర్వాత తెలిసింది. ఒక సంఘటన జరిగితే.. మంచి సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిపోయి ప్రాజెక్టును ఆపేయాలని, దుష్ప్రచారం మొదలు పెట్టిన్రు. అటువంటి వాళ్లకు సీట్లు, ఓట్లు, కమీషన్లు కావాలి కావచ్చు కానీ.. నాకు నా నల్లగొండ గుండెలపై నుంచి ఫ్లోరైడ్ పోవాలని మాత్రమే ఉంది. బీళ్లన్ని నీళ్లు నిండి సాళ్లవెంట మొలకలు మొలవాలని మాత్రమే ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని సవాళ్లు ఎదురైనా SLBC ని పూర్తి చేసి తీరుతామని నల్లగొండ బిడ్డలకు హామీనిస్తున్నాం.

### వ్యవసాయ రంగం :

రైతు భరోసా:"రైతుకు ఆర్థిక భరోసా అందిస్తే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉంటుందనే" భావనతో మా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.
అందులో భాగంగానే రైతు భరోసా పథకం క్రింద 2025 వానాకాలం కు గాను జిల్లాలో ఒక్కో ఎకరానికి 6 వేల చొప్పున 5 లక్షల 26 వేల 363 మంది



మిగతా11లో..

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



(10 పేజీ తరువాయి..)
రైతులకు716.48 లక్షల రూపాయలను జమ చేయనైనది.

**రైతుబీమా పథకము:**

రైతుకు బీమా ఉంటే కుటుంబ ధీమాతో ఉంటుందని భావించాం కాబట్టి రైతుబీమాకు ప్రాధాన్యనిస్తున్నాం. రైతుబీమా పథకం క్రింద నల్గొండ జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 98 వేల 103 మంది రైతులు నమోదు చేసుకోవడం జరిగింది. ఇప్పటి వరకు 1196 రైతు కుటుంబాలకు 59 కోట్ల 80 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

**విత్తనాలు మరియు ఎరువుల పంపిణీ:**

ఈ సీజన్ లో4927 మంది రైతులకు 50% సబ్సిడీ పై2642 క్వింటాళ్లపచ్చి రొట్టె విత్తనాలు అందించడం జరిగింది. దీనికోసం రూ.184.3 లక్షల సబ్సిడీగా అందించాం. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే 38,539 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయడంతో పాటుగా 3,66,872.45 టన్నుల వివిధ ఎరువులను పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రస్తుతం 4761.71 టన్నుల యూరియా మరియు 24285.61 మెట్రిక్ టన్నుల వివిధ ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

**వరి ధాన్యం కొనుగోలు:**

2024-25 రబీలో 6 లక్షల 1 వేయి 772 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అతి తక్కువ సమయంలో సేకరించడం జరిగింది మరియు రైతుల బ్యాంక్ ఖాతాల్లో 1395 కోట్ల రూపాయలను జమచేయడం జరిగింది.

**వ్యవసాయ యాంత్రీకరణ:**

2025-26 సంవత్సరానికిగాను ప్రభుత్వం జిల్లాలో 807.29 లక్షల సబ్సిడీతో 10 వేల 475 వివిధ యంత్ర పరికరాలు సరఫరా చేయాలని ప్రణాళిక సిద్ధం చేశాం. ఇందులో మహిళా రైతులకు, షెడ్యూల్డ కులాల మరియు షెడ్యూల్డ తెగల రైతులకు 50% రాయితీపై మరియు ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పనిమోట్లు సరఫరా చేయబోతున్నాం. జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను 23 పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా 62 వేల మంది రైతుల నుండి రూ.1331.18 కోట్ల విలువ గల 1 లక్షా 81 వేల 455 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరిగింది.

**చేయూత :**

"చేయూత పథకం ఆపదలో తోడుగా నిలిచే ఊతకర్రలా సాయంగా ఉండాలనే లక్ష్యం"తో2 లక్షల 3 వేల 755 మంది లబ్దిదారులకు వృద్ధాప్య, వితంతు, కల్లుగీత, బీడీ, చేనేత కార్మికులకు మరియు ఒంటరి మహిళలకు 54 కోట్ల 6 లక్షల 29 వేల రూపాయల పించన్లు పంపిణీ చేయడం జరిగింది.

2025-26 సంవత్సరానికి.. బ్యాంకు లింకేజీ ద్వారా జిల్లాలోని 2 వేల 638 స్వయం సహాయక మహిళా సంఘాలకు 310 కోట్ల 48 లక్షల రూపాయల రుణం మంజూరీ చేయడం జరిగింది. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఇప్పటి వరకు 163 కోట్ల 77 లక్షల రూపాయలు ఖర్చు చేసి 3 లక్షల 87 వేల మంది కూలీలకు ఉపాధి కల్పించడం జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరములో స్త్రీనిధి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 36 కోట్ల 49 లక్షల రూపాయల రుణ సౌకర్యం కల్పించనైనది. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**విద్యుత్తు రంగం :**

24 గంటల ఉచిత విద్యుత్ :జిల్లాలో 2 లక్షల 40 వేల 833 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 2632 కోట్ల రూపాయల సబ్సిడీ తో 24 గంటల ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతున్నది. అదేవిధంగా 1,563 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నారు.

**విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం:**

జిల్లాలో 110.74 కోట్ల రూపాయలతో 40 విద్యుత్ ఉప కేంద్రాలను మంజూరీ చేసుకున్నాం. అందులో 9 విద్యుత్ ఉప కేంద్రాల పనులు పూర్తి వినియోగంలోకి తీసుకువచ్చాం. మిగిలిన విద్యుత్ ఉప కేంద్రాల పనులు పూర్తి కావలసి ఉంది.

**యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ :**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2025 డిసెంబర్ నాటికి మిగిలిన 3 యూనిట్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కృషి చేస్తున్నాం. సుమారు 36 వేల 132 కోట్ల రూపాయలతో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగానే 900 మంది జెన్కో సిబ్బంది, 200 మంది %దీఎజూ% సిబ్బంది పర్యవేక్షణలో 8 వేల మంది కార్మికులు యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయాలని రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారు. ప్రస్తుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్ లో రోజుకు సుమారు 38.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నది. యాదాద్రి ప్లాంట్ లో పనిచేసే సిబ్బంది కోసం 972 కోట్ల రూపాయలతో 2078 నివాస గృహాలతో ఇంటెగ్రేటెడ్ టౌన్ షిప్ నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు భూమి పూజ చేశారు.

**పరిశ్రమలు :**

టి.జి.ఐ.పాస్ చట్టం క్రింద 2025-26 వరకు వివిధ శాఖల నుండి 28 పరిశ్రమలకు అనుమతుల కోసం 79 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 66 దరఖాస్తులకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ పరిశ్రమల ద్వారా 67 కోట్ల రూపాయల పెట్టుబడులు రావడమే కాదు,663 మందికి ఉపాధి లభిస్తుంది. టి-ప్రైడ్ మరియు టి-ఐడియా పథకం క్రింద 2025-26 వరకు 298 పరిశ్రమల/సర్వీసు యూనిట్లకు 16.17 కోట్ల రూపాయల పెట్టుబడి రాయితీ మంజూరు చేయడం జరిగింది.

**వైద్యం మరియు ఆరోగ్యం :**

వైద్యోనారాయణోహరి అన్నారు పెద్దలు.. డాక్టర్లు దేవుళ్లతో సమానం.. డాక్టర్లు ప్రజలకు చికిత్స అందించడానికి దవాఖానలు అందుబాటులో ఉంచితే ప్రజలకు మరింత మరుగైన జీవన ప్రమాణాలు అందించొచ్చని భావిస్తుంది కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం. అందులో భాగంగానే.. మిర్యాలగూడెం, నాగార్జునసాగర్, దేవరకొండ లో ఏరియా హాస్పిటల్స్ మరియు మర్రిగూడ వద్ద కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చాం. దీని ద్వారా కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అంతేకాదు,మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ ను 100 నుంచి 200 పడకల సామర్ధ్యానికి పెంచడం జరిగింది. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి కావొచ్చాయి. మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో 3 కోట్ల రూపాయలతో సి.టి. స్కాన్ మెషీన్, MRI మెషీన్ కూడా అందుబాటులోకి రావడం జరుగుతుంది. హాలియాలో ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి అయ్యాయి.

**ప్రభుత్వ నర్సింగ్ కళాశాల**

నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి గంధంవారిగూడెం రోడ్ SLBC నల్లగొండ దగ్గర 5 ఎకరాలలో 20 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి.

**మెప్మా :**

2025-26 సంవత్సరంలో ఎస్.హెచ్.జి. బ్యాంకు లింకేజీ ద్వారా 1038 స్వయం సహాయక సంఘాలకు 98కోట్ల రూపాయల రుణాల మంజూరు లక్ష్యానికి గాను.. 347 స్వయం సహాయక సంఘాలకు 49కోట్ల రూపాయల రుణాలు ఇప్పించి 49.96 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగింది. మహిళా శక్తి పథకం ద్వారా గ్రూప్ ఎంటర్ ప్రైజెస్ క్రింద 69 మహిళా స్వయం సహాయక సంఘాలకు 13కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలు మంజూరు లక్ష్యానికి గాను 29 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయలమంజూరీ చేశాం. వ్యక్తిగత ఎంటర్ ప్రైజెస్ క్రింద 410 మంది లబ్దిదారులకు 6.8 కోట్లరూపాయలు ఇప్పించి 102.50 శాతం ప్రగతిని సాధించాం.

**యువతకు ఉపాధి అవకాశాలు :**

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. జిల్లాలో వివిధ బహుళజాతి మరియు స్థానిక ప్రైవేటు సంస్థల సహకారంతో మొత్తం 119 జాబ్ మేళాలు నిర్వహించి 1150 మంది నిరుద్యోగులకు వారి అర్హతలకు తగినట్టుగా పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది.

**విద్యా రంగం :**

ప్రత్యేక అవసరాలు కలిగిన 5-18 వయస్సు గల బాల బాలికల కొరకు 4 భవిత కేంద్రాల నూతన భవనాల నిర్మాణం, 27 పాత భవనాల పునర్నిర్మాణం కొరకు 1.20 కోట్ల అంచనాతో పనులు పూర్తి కావొచ్చాయి. వీటిలో ప్రస్తుతం 493 మంది విద్యార్థులు చదువుతున్నారు.131 కె.జి.బి.వి.లలో 4.40 కోట్ల అంచనాతో వివిధ మరమ్మత్తుల పనులు పూర్తి కావచ్చినవి. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ఏర్పాటులో భాగంగా నల్లగొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోపాఠశాలల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగింది. నల్లగొండ నియోజకవర్గంలో ఇప్పటికే పనులు పురోగతిలో ఉన్నాయి. మిగిలిన 5 పాఠశాలల నిర్మాణం టెండర్ దశలో ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకున్యాయ, మరియు బీఫార్మసీ విద్యను అందించాలని గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాను. అందులో భాగంగానే మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అన్నెపర్తి వద్ద 5 కోట్ల రూపాయలతో న్యాయ విద్యా కళాశాల మరియు 6 కోట్ల రూపాయలతో బి-ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం అన్నెపర్తి వద్ద అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ప్రహరీగోడ నిర్మాణం కొరకు దాదాపు 11.80 కోట్ల రూపాయలను మరియు ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కొరకు 18.9 కోట్ల రూపాయలు మంజూరై పనులు ప్రగతిలో ఉన్నాయి.

**షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ :**

జిల్లాలోని 45 ప్రీమెట్రిక్ వసతి గృహాలలో 3142 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం కల్పించి నిర్వహణ కొరకు 1.70 కోట్లు ఖర్చు చేయనైనది. 15 కళాశాల వసతి గృహాలలో 591 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం కల్పించి నిర్వహణ కొరకు 83 లక్షలు ఖర్చు చేస్తున్నాం. 2025-26 సంవత్సరానికి కార్పొరేట్ కళాశాల పథకం క్రింద 101 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం కల్పించనైనది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల చొప్పున 5 మంది విద్యార్థులకు 50 లక్షలు మంజూరీ చేయడం జరిగింది. 2024-25 సంవత్సరంలో పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పాడి గేదెల పథకం క్రింద 12 మంది లబ్దిదారులకు 16.80 లక్షలతో యూనిట్లను గ్రౌండింగ్ చేయనైనది.

**గిరిజన సంక్షేమ శాఖ :**

జిల్లాలో 32 గిరిజన వసతి గృహాలు మరియు ఆశ్రమ పాఠశాలలు, 11 కళాశాల వసతి గృహాలలో 8013 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి వసతి మరియు భోజన సదుపాయాల నిమిత్తం ఈ ఆర్థిక సంవత్సరంలో 7 కోట్ల 56 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. మరియు ఉపకార వేతనాల క్రింద 1802 మంది గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 1.8 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి పథకం క్రింద 15 మంది విద్యార్థులకు 524 లక్షల రూపాయలు మంజూరు చేయనైనది.

**పోడు పట్టాల పంపిణీ :**

జిల్లాలో అర్హత కలిగిన 2,928 మంది లబ్దిదారులకు 5,577 ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

**వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ**

తెలంగాణ ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు డైట్ చార్జీలను 40 శాతం వరకు పెంచడం జరిగింది.జిల్లాలో విద్యార్థుల ఉపకార వేతనాల కోసం ఇప్పటికే రూ.2.79 కోట్లు విడుదల చేయడం జరిగింది. జిల్లాలో ఫీజు రీయింబర్స్మెంట్ క్రింద విద్యార్థులకు మొదటి విడతగా రూ.3.30 కోట్లు విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వం జిల్లాలో 2 వేల 615 మంది లబ్దిదారులకు కాటమయ్యసురక్షా కవచాలను పంపిణీ చేయడం జరిగింది.

**అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ :**

నల్లగొండ జిల్లాలో 6 మైనార్టీ గురుకుల పాఠశాలల్లో మరియు 6 జూనియర్ కళాశాలల్లో 2,962 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారు. మెస్ ఛార్జీలు, బోధన రుసుముల క్రింద ఇంటర్ నుంచి పీజీ వరకు చదువుకునే విద్యార్థులకు 6 కోట్లు 88 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. విదేశాలలో పై చదువుల కొరకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా 2 కోట్ల 35 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

**క్రిస్మస్ పండుగ**

క్రిస్మస్ పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లాలో 6 నియోజకవర్గాలకు 12 లక్షల రూపాయలతో క్రిస్మస్ వేడుకలు మరియు 21 లక్షల రూపాయల నిధులతో రంజాన్ పండుగకు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది.

**జిల్లా యువజన మరియు క్రీడల శాఖ**

జాతీయ స్థాయి 4వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ క్రీడల పోటీలలో మన జిల్లా 2 బంగారు పతకాలు మరియు 2 కాంస్య పతకాలు పొందటం జరిగింది.చెన్నైలో నిర్వహించిన అండర్ -15 ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో మన దేశం తరపున మిర్యాలగూడ ఇండోర్ స్టేడియం నందు శిక్షణ పొందుతున్న క్రీడాకారుడు పాల్గొనడం జరిగింది.

**పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్**

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వివిధ పథకాల క్రింద సి.సి. రోడ్లు, డ్రైనేజీలు, గ్రామీణ రహదారుల నిర్మాణాలు, బ్రిడ్జిల పనులు, భవనాల నిర్మాణాలు, రోడ్ల మరమ్మత్తులకు గాను 353.57 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2418 పనులు మంజూరు అయినవి. ఇప్పటి వరకు 830 పనులు పూర్తి చేయడం జరిగింది.

**రహదారులు మరియు భవనములు**

నల్లగొండ పట్టణంలో లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠంశివాలయం గుట్ట ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.140 కోట్ల రూపాయలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో కలెక్టరేట్ నల్లగొండ నందు అదనపు విభాగము , అదనపు గదుల నిర్మాణం కొరకు 36 కోట్ల రూపాయలు మరియు NAC బిల్డింగ్ కొరకు 10 కోట్ల రూపాయలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి. దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు వెళ్ళడానికి NAM రోడ్లను కలుపుతూ నాలుగు వరుసల సి.సి. రోడ్లను 236 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడ్డాయి, పనులు పురోగతిలో కలవు.

**కార్మిక శాఖ :**

పరిశ్రమలలో పని చేస్తూ గాయాలపాలైన కార్మికులకు మరియు మరణించిన కుటుంబాలకు గత సంవత్సర కాలంలో మొత్తం 32 మంది కార్మికులకు కార్మిక నష్టపరిహార చట్టం క్రింద రూ. 1.43 కోట్లు ఇవ్వడం జరిగింది.
వివిధ సంక్షేమ పథకాలలో మొత్తం 472 మంది కార్మికులకి 1.79 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

**ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ**

ప్రతి సంవత్సరం గీత కార్మికులు చెల్లించవలసిన చెట్టుపన్ను శాశ్వతంగా రద్దు చేయడం జరిగింది. దీని ద్వారా జిల్లాలోని 26 వేల 662 మంది కల్లు గీత కార్మికులు లబ్ది పొందుతున్నారు.
కల్లు గీత వృత్తి చేపడుతూ, కల్లు తీస్తూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి గాయపడిన వారికి మరియు చనిపోయిన వారి కుటుంబాలకు మొత్తం 575 మందికి 8 కోట్ల 92 లక్షల 30 వేల రూపాయలు ఎక్స్గ్రేషియా మంజూరు చేయడం జరిగింది.

**దేవాదాయ - ధర్మాదాయ శాఖ**

జిల్లాలో పురాతన ఆలయాల అభివృద్ధి కోసం సి.జి.ఎఫ్. నిధి నుండి 39 దేవాలయాలకు 15 కోట్ల 79 లక్షలతో పనులు జరుగుచున్నవి మరియు బలహీన వర్గాల కాలనీ పథకం ద్వారా 45 దేవాలయాలకు 5 కోట్ల 40 లక్షలు మంజూరై పనులు జరుగుచున్నవి.

**శాంతి భద్రతలు - మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**

జిల్లా పోలీసు యంత్రాంగం శాంతి భద్రతల పర్యవేక్షణకుమిషన్ పరివర్తన్ అనే కార్యక్రమం చేపట్టారు. దీని ద్వారా నల్లగొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడం మరియు గంజాయి రవాణా అరికట్టడానికి చెక్ పోస్టులు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఒక్క జూలై నెలలో 90 కేసులలో ఏకంగా 106 మంది బాల కార్మికులను కనిపెట్టడం జరిగింది. మహిళలపై దాడులను నివారించడానికి జిల్లాలో షీ టీం లు సమర్థవంతంగా పని చేస్తున్నాయి. ఆపరేషన్ చబుత్రా ద్వారా అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది కలిగించే ఆకతాయిలను ఈ కార్యక్రమం ద్వారా అదుపు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి మరియు మెరుగైన సేవలు అందించడానికి ప్రతి గ్రామానికి గ్రామ పోలీసు అధికారిని నియమించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన అందరికీ అందేలా నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గౌరవ చైర్మన్ తెలంగాణ శాసన పరిషత్, గౌరవ ఇంఛార్జ్ మంత్రివర్యులు, గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి వారు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్, జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి చైతన్యపరుస్తున్న మీడియా ప్రతినిధులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మీ... భవదీయులు...

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

రహదారులు & భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు.

## రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు- అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్కు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్లూమ్స్కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవితల్లి బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టు-బడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టు-బడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టు-కుని మద్యం పాలసీ రూపొందించాం. నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతం చేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ' అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇస్తాం. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు.. గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన ఎస్సీ వర్గానికి అండగా నిలిచాం.. వారి హక్కులు కాపాడుతూ... వారి నిధులు వారికే ఖర్చు చేస్తున్నాం. ఎస్సీల సంక్షేమం కోసం గత బడ్జెట్లో రూ.20,281 కోట్లు- కేటాయించాం అన్నారు చంద్రబాబు.. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా... ఏ వర్గాన్ని నొప్పించకుండా ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు- చేసి విద్యుత్ ఇస్తాం. ఆదాయ మార్గాన్ని చూపిస్తాం అన్నారు.. ఇక, ఆశావర్కర్ల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాం. 43 వేల మంది ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ- గరిష్టంగా రూ.1.50 లక్షలు పొందేలా చేశాం.. చౌక దుకాణాల ద్వారా ఎప్పుడు కావాలన్నా రేషన్ సరుకుల్ని తీసుకునా వీలు కల్పించాం. ఃఉ÷ఖ వాహనాల రద్దుతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేశాం. 18 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెలా 26వ తేదీ నుండి రేషన్ ఇంటి వద్ద అందిస్తున్నాం. 2029 నాటికి అందరికీ సొంతిల్లు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం.



## డివిజన్ లోని 20 సెంటర్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 15:**
శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని 20 సెంటర్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలాభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు డివిజన్ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# సూపర్ సిక్స్..సూపర్ హిట్

- హామీలన్నీ అమలు చేస్తున్నాం
- అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు
- ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు
- స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్ట్15( వెలుతురు):**
'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి



చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది.

తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటుంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

- ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్

**హైదరాబాద్,ఆగస్ట్15( వెలుతురు):**
డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ- కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

- ఉచితబస్సు ప్రయాణంపై పవన్ కళ్యాణ్



**విజయవాడ,ఆగస్ట్15( వెలుతురు):**
ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్టు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన అకుంఠిత దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది.. కనీసం రూ. 2000 కోట్లు- ఏడాదికి ఖర్చు చేసి ఈ పథకం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 8, 458 బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉంటాయి.. నిర్ణీత ఐడీ చూపించి 5 రకాల బస్సులలో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతీ బస్సులోనూ సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు కూడా ఏర్పాటు- చేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఉండవల్లి నుంచి వస్తుంటే మహిళలతో మాట్లాడుతుంటే రూ. 1500 నుంచి 2 వేల రూపాయల వరకూ పొదుపు అవుతుందని చెపుతున్నారు.. పథకాలు ముందుకు తీసుకెళ్ళడానికి మాపై ప్రజలు పెట్టిన భరోసా కారణం.. ఆ భరోసానే ఇవాళ ఉచిత బస్సు ప్రయాణం తెచ్చింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, అమరావతికి నిధులు రావడానికి మార్గ నిర్దేశకత్వర చేసిన మోడీ, చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని డిప్యూటీ- సీఎం పవన్ పేర్కొన్నారు.

## ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

- ప్రమాదంలో పదిమంది దుర్మరణం




**కోల్‌కతా,ఆగస్ట్15( వెలుతురు):**
స్వాతంత్య్ర దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

# మహిళలతోనే ఏదైనా సాధ్యం

- మహిళా సాధికారితకు బాబుపెద్దపీట
- చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా
- స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్



**విజయవాడ,ఆగస్ట్15( వెలుతురు):**
అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు- మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ- ఏర్పాటు- చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ.. జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి, చెల్లిని పట్టించుకోని వ్యక్తి.. ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు- పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

## అన్ని రంగాల్లో కర్నూలను అగ్రగామిగా నిలుపుతా

- పరిశ్రమలు పెట్టేందుకు అనేక సంస్థలు రాక
- పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగరవేసిన భరత్

**కర్నూలు,ఆగస్ట్15( వెలుతురు):**
కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. జిల్లాలో గతంలో ఆగిపోయిన ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు జారీ చేసింది అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీ- ల్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టీజీ భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటు-చేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ఎ÷-లాన్ ను రూపొందించిందన్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన 3 వేల 502 మంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు- పెట్టు-బడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు- పెట్టు-బడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టు-బడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటు-కు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అలాగే రూ.7,000 కోట్లు- పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టు-బడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు- పెట్టు-బడితో ఈ-మొబిలిటీ- బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు- పెట్టుబడితో సెన్సొరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటేడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు- పెట్టు-బడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు- కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటు-కు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు-, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు- చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు- జమ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులంలు, 400 పశువుల తొట్లు- నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఆదాయం పెంపొందించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టమన్నారు. గృహ నిర్మాణం కింద ఎస్సీ, బీసీ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.90 కోట్లు- మంజూరు చేసిందన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా రూ.86 లక్షలతో 26 బిసి వసతి గృహాలలో 100 శాతం మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు- చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో 3.62 లక్షల మంది పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం రూ.60 కోట్లతో ఐపి బ్లాక్ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.క్యాష్ ప్రైజ్ లో భాగంగా -ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజిబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ అందజేశారు.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com